జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 337 | హైదరాబాద్, సెప్టెంబరు 27 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## బహుజనుల....

# ఆర్థిక స్వావలంబనే స్నేహ మాక్స్ లక్ష్యం

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ వర్క్ షాప్‌లో డాక్టర్ కటికల శివభాగ్యారావు







విశాఖపట్నం, సెప్టెంబర్ 26, (ప్రజాపాలన బ్యూరో) :స్నేహ మాక్స్ సంస్థ బహుజనుల కోసం సోషల్ ఇంజనీరింగ్ సిస్టమ్ లో సేవలు అందిస్తుందని స్నేహ మాక్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. ఆదివారం విశాఖలో పౌర గ్రంథాలయం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ కు వర్క్ షాప్ ఆన్ ఇనిస్టిట్యూన్ అండ్ ఎంప్లాయిమెంట్ అన్న అంశం పై ఒక రోజు సదస్సు జరిగింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథి గా డాక్టర్ శివ భాగ్యరావు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. స్నేహ గ్రూప్ సంస్థను ఏర్పాటు చేసి ఇరవై ఏళ్లు దాటాయి అన్నారు. ఈ సంస్థ అంచె లంచెలుగా ఎదుగుతూ అనేక ఇనిస్టిట్యూషన్స్ నెలకొల్పామన్నారు. స్నేహ మాక్స్ పెట్టి 12 సంవత్సరాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ సంస్థలో 50 వేల కుటుంబాలు బాగాస్వామ్యంగా ఉన్నాయని తెలిపారు. 323 మంది ఉద్యోగులు ఇందులో పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 14న అంబేద్కర్ పుట్టినరోజు ను పురస్కరించుకొని 17 లక్షలు మంది బహుజన పిల్లలకు పుస్తకాలు, స్వీట్స్, వండ్లు వంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సదస్సు కు స్నేహ గ్రూప్ హెచ్. ఆర్. అండ్ అడ్మిన్, మాస్టర్ కీ న్యూస్ ఛానల్ డైరెక్టర్ పద్మశర్మ అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథి గా పారస్ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ హాజరు అయ్యారు. ఈ సదస్సు లో విశాఖపట్నం స్నేహ మాక్స్ లిమిటెడ్ (మిగతా 2లో..)

### ఇ.డిల సదస్సులో

## డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ



ఈ సదస్సు లో డాక్టర్ సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ స్నేహ మాక్స్ లో నెలకు 30 వేల రూపాయల సాలరీ తో ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ లు గా పనిచేయటానికి ముందుకు వచ్చిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.స్నేహ చారిటబుల్ ట్రస్ట్ నేడు స్నేహ టీవీ,అంబేడ్కర్ మాస్టర్ కీ టీవీ చానెల్, ప్రజాపాలన వంటి మీడియా సంస్థల సంస్థలతోపాటు మరో 16 సంస్థలు గా విస్తరించింది అన్నారు. పేద ప్రజలను అధిక వడ్డీల బారి నుండి విముక్తి చేసే గొప్ప సంకల్పం తో స్నేహ మాక్స్ సొసైటీ ఏర్పడిందని అన్నారు. 50 వేల కుటుంబాలకు..ముఖ్యంగా మహిళ లకు లోన్స్ ఇచ్చి ఆదు కోవటం జరుగుతుందని తెలిపారు..బహుజనుల కోసం ఏర్పాటు చేసిన ఈ స్నేహ బహుజన బ్యాంక్ ను 85 శాతం గా ఉన్న బహుజన ప్రజలకు మరింత చేరువ చెయ్యాలన్నదే కంపెనీ ప్రధాన లక్ష్యం అని వివరించారు. ఈ దృఢ సంకల్పం మేరకు30 వేల రూపాయల జీతం తో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ గా నియమించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఆచార్య శాంతయ్య, ఆచార్య బల్ల అప్పారావు, ప్రభాకర్, డైరెక్టర్స్ మాటూరి శ్రీనివాస రావు, అల్లాడి పున్నారావు, ఉండవల్లి శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటేశ్వర రావు తదితరులు మాట్లాడారు.

## వారి ఆర్థిక మూలాలను...

# దెబ్బతీయాలి: అమిత్ షా



న్యూఢిల్లీ,సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: వామపక్ష తీవ్రవాదుల ఆర్థిక మూలాలను దెబ్బతీయడం ముఖ్యమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పారు. ఇలా చేస్తే ఏడాదిలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవస్థలు మరింత సమన్వయంతో చురుగ్గా పని చేయాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో షా భేటీ అయ్యారు. వామపక్ష తీవ్రవాద సమస్యపై చర్చించారు. (మిగతా 2లో..)

# తీరం దాటనున్న 'గులాబ్'



విశాఖపట్నం, సెప్టెంబర్ 26 (ప్రజాపాలన బ్యూరో ) : గులాబ్ తుఫానుపై శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తం అయింది. జిల్లా వ్యాప్తంగా అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసింది. సెలవులను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ రద్దు చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన గులాబ్ తుఫాను గోపాల్ పూర్ కు తూర్పు ఆగ్నేయంగా 110 కిలోమీటర్ల దూరంలో, కళింగపట్నం కు తూర్పు వాయువ్యంగా 130 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేసిన బులిటెన్ విడుదల చేసింది. ఉత్తర ఆంధ్ర దక్షిణ ఒడిషా తీరప్రాంతంలో కళింగపట్నం గోపాల్ పూర్ మధ్య దాదాపు 95 కిలో మీటర్ల వేగం గాలులతో ఆదివారం అర్ధరాత్రి (మిగతా 2లో..)

# దొడ్డు బియ్యం కొనుగోలు చేయండి


### కేంద్ర మంత్రిని కోరిన కెసిఆర్



న్యూఢిల్లీ,సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి:ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ తో సమావేశమయ్యారు. రాష్ట్రం నుంచి ఉత్పత్తి అయ్యే దొడ్డు బియ్యం కొనుగోలుపై కేంద్ర మంత్రితో చర్చించారు దొడ్డు బియ్యం కొనుగోలు అసాధ్యమని ఇప్పటికే నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఈసారి కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కోరినట్లు సమాచారం అనంతరం హెూంమంత్రి అమిత్ షా ను సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా కలిశారు సుమారు అరగంట పాటు భేటీ కొనసాగింది


### గులాబ్ తుఫాన్ ఎఫెక్ట్..

# హైదరాబాద్ లో హై అలర్ట్



హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి:గులాబ్ తుఫాన్ ప్రభావం కారణంగా రాగల 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు హైరాబాద్ పరిధిలో హై అలర్ట్ ప్రకటించారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. (మిగతా 2లో..)

## న్యాయవ్యవస్థలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అవసరం: చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: దేశ న్యాయవ్యవస్థలో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. న్యాయ కళాశాలల్లోనూ ఇదే తరహా రిజర్వేషన్ అవసరమని పేర్కొన్నారు. ప్రధాన న్యాయమూర్తి సహా నూతనంగా నియమితులైన తొమ్మిది మంది జడ్జిలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా.. మహిళా న్యాయమూర్తులను ఉద్దేశించి జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడారు.

## మళ్ళీ కేసీఆర్ నోట ఆ మాట వినిపించదేమో: విజయశాంతి



హైదరాబాద్,సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో ప్రభుత్వ కొలువుల భర్తీ... ప్రాణం లేని మనిషిని బతికించడం... రెండూ ఒకటే అని జనానికి బాగా అర్థమైందని బీజేపీ నాయకురాలు విజయశాంతి ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు. 50 వేల కొలువుల భర్తీ అంటూ నెలలకు నెలలు గడిపేస్తున్నారని, వాటిని భర్తీ చేసి నిరుద్యోగుల ఆశలు నెరవేర్చే ఆలోచన ఈ సర్కారుకు లేనే లేదని ఆమె వ్యాఖ్యానించారు. మొత్తం లెక్కలు సక్రమంగా తీస్తే దాదాపు లక్షకు పైగా ప్రభుత్వ కొలువులు ఖాళీగా ఉంటాయని పలు వర్గాలు పేర్కొంటున్నాయని విజయశాంతి తెలిపారు."ఎలాగో కిందా మీదా పడి సుమారు 65 వేల ఖాళీలు ఉన్నట్లు ఆర్థిక శాఖ తేల్చి చెప్పినా.... లెక్కలు అసమగ్రంగా ఉన్నాయని నివేదికల్ని పక్కన పడేశారు తప్ప, అధికార యంత్రాంగంతో సరైన లెక్కలు తీసి నిరుద్యోగులకు న్యాయం చెయ్యాలనే ఆలోచన లేని దుస్థితి కనిపిస్తోంది. గతంలో కమల్ నాథన్ కమిషన్ పేరు చెబుతూ ఉద్యోగాల భర్తీకి కాలయాపన చేసిన ఈ సర్కారు... ఇప్పుడు ఖాళీలపై సరైన వివరాల్లేవంటూ కాలం గడిపేస్తోంది.




## వారి ఆర్థిక మూలాలను... దెబ్బతీయాలి: అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టుల కారణంగా గడచిన 40 సంవత్సరాల్లో 16 వేల మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని షా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ థాకరే, బీహార్ సీఎం నితీశ్ కుమార్, జార?ండ్ సీఎం హేమంత్ సోరేన్ హాజరయ్యారు. సమావేశానికి చత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ డుమ్మా కొట్టారు. అయితే సమావేశానికి రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలు కూడా హాజరు కావడంతో సీఎం భూపేశ్ గైర్హాజరును రాజకీయ కోణంలో చూడలేమని షా అన్నారు.

## మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సీఐ మహేందర్ రెడ్డి కి సన్మానం




బాలాపూర్:సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: 2021వినాయక చవితి ఉత్సవాలను, గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని శాంతి భద్రతలతో సమర్థతతో సామరస్యంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 16 వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, శ్రీ సాయి కృప నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మేకల యాదగిరి ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సిఐ మహేందర్ రెడ్డి కి సన్మానం. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... రాత్రి పగలు విధులు నిర్వహించిన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డికి శక్తి వంచన లేకుండా బందోబస్తులో ఎంతో కృషి చేసిన పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృపా నగర్ కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల యాదగిరి , ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, పెద్ది రెడ్డి , సహదేవ్ లు కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు.

## బనిగండ్లపాడు గ్రామంలో లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఎర్రుపాలెం,సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్ 26వ తేదీఎర్రుపాలెం మండలం లోని బనిగండ్లపాడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ జంగా పుల్లా రెడ్డి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ గారి జయంతి వేడుకల్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంలో చాకలి దర్శి మేల దుర్గమ్మ గారికి చీర పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సెక్రటరీ రాధాకృష్ణ, ఉప సర్పంచి రామకృష్ణ, టిఆర్ఎస్ మహిళా మండలి అధ్యక్షురాలుశీలం ఉమామహేశ్వరి, యన్నం సత్యనారాయణ రెడ్డి, వార్డు మెంబర్ లక్ష్మీ,రామి రెడ్డి, అంగన్వాడీ టీచర్ ఉమా, రామారావు, సొసైటీ సాంబ, చాకలి యూత్ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణని పరామర్శించిన బొబ్బిళ్ళపాటి బాబురావు



మధిర, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి:ఇటీవల ఢిల్లీలోని జారి కిందపడి కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాదులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సామాజిక ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పరామర్శించిన తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బొబ్బిళ్ళపాటి బాబురావు ఈ సందర్భంగా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని కాంక్షించారు ఈ కార్యక్రమం హలో నాయకులు రాంబాబు యాదవ్ , సురేష్ రెడ్డి పలువురు పాల్గొన్నారు

# తీరం దాటనున్న 'గులాబ్'

(మొదటి పేజీ తరువాయి)

తీరం దాటే అవకాశం ఉందని తెలియజేసింది. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని సూచించారు. తీరప్రాంతంలోని 12 మండలాల్లోని గ్రామ ప్రజలను, వరదలు సంభవించుటకు అవకాశం ఉన్న 19 మండలాల ప్రజలను మరింత అప్రమత్తం చేసారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరదలు రావచ్చని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కంట్రోల్ రూమ్ 08942 240557 ను ఏర్పాటు చేశారు.డివిజన్, మండల స్థాయి కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు.ప్రత్యేక అధికారులను నియమించారు. 75 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు . ఆహార ధాన్యాలు, తాగు నీరు, జనరేటర్లు తదితర సామగ్రిని అనుసంధానం చేసారు. పునరావాస కేంద్రాల్లో చిన్నారులకు, వృద్ధులకు అవసరమగు పాలు, బిస్కెట్లు, రొట్టెలు తదితర ఆహార పదార్థాలు అందించుటకు అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2 జాతీయ విపత్తు నిర్వహణ బృందాలు,4 రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. రిస్క్యూ ఆపరేషన్లు చేయుకు నిపుణులను, అందుకు కావలసిన పరికరాలను సిద్ధం చేసారు. తాగు నీటి సమస్య సంభవిస్తే విద్యుత్ లేని సమయంలో డిజి సెట్లను ఉపయోగించి సమస్యను పరిష్కరించుటకు చర్యలు చేపట్టారు. రహదారులపై రవాణాకు అంతరాయం కలిగితే తక్షణం తొలగించుటకు జెసిబిలు, జెసిబి ఆపరేటర్లను సిద్ధం చేసారు. విద్యుత్ రంపాలు, ఇతర సామగ్రిని సిద్ధం చేసారు. విద్యుత్ స్థంబాలు పడిపోవడం లేదా అంతరాయం కలిగితే తక్షణ పునరుద్ధరణకు ఏర్పాట్లు చేసారు. అవసరం మేరకు జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. పశువులను సురక్షితంగా ఉంచుటకు, వాటికి కావలసిన ఆహారం, మందులను అందించుటకు పశుసంవర్ధక శాఖకు బాధ్యతలను అప్పగించారు. వరదల పరిస్థితిపై జలవనరుల శాఖను అప్రమత్తంగా చేసారు. అన్ని శాఖల అధికారులను సంప్రదించి తక్షణ చర్యలు చేపట్టుటకు ఫోన్ నంబర్లను కంట్రోల్ రూమ్ లో సిద్ధంగా ఉంచారు. విపత్తుల నిర్వహణ బృందాలను, పరికరాలను తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే చేరవేశామని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ తెలిపారు.కమ్యూనికేషన్ వ్యవస్థకు ఆటంకం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. కమ్యూనికేషన్ వ్యవస్థకు ఆటంకం కలిగితే సహాయక చర్యలకు ఇబ్బందులు ఏర్పడతాయని భావిస్తూ సంబంధిత ఆపరేటర్లకు తగు సూచనలు, సలహాలు చేశారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఆహార ధాన్యల లభ్యత సిద్ధం చేసారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఎటువంటి పరిస్థితుల్లోనూ చికిత్సకు ఆటంకం కలుగకుండా ఉండుటకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఆక్సిజన్ లభ్యత నిరంతరం ఉండుటకు ఏర్పాట్లు చేసారు. ఆసుపత్రుల్లో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ వైద్యం అందించుటకు నిర్ణయించారు. అదేసమయంలో పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా తుఫాను అనంతర పరిస్థితులలో వైద్య సేవలు విస్తృత పరచుటకు చర్యలు చేపట్టారు. రైతులు తమ పంటలు నష్టపోకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన సూచనలు సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వరదలు వచ్చే ప్రాంతాలు, నీటమునిగే ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అవసరం మేరకు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని కలెక్టర్ కోరారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన అన్నారు. పునరావాస కేంద్రాల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయుటకు గల చర్యలు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుటకు, తాగునీటి సరఫరాకు, ఆహార ధాన్యాల సరఫరాకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని వాటికి అవసరమయ్యే ఇంధనాన్ని కూడా అందించుటకు పెట్రోల్ బంకులను అనుసంధానం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి నదులలో వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, చెరువులు, కాలువలు, నీటి గుంటల్లో వరద పరిస్థితులను తెలియజేసి ప్రజలు అప్రమత్తంగా ఉంచుటకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఒడిశా అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరద పరిస్థితులను అంచనా వేయాలని ఆయన పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నుండి కలెక్టర్ జిల్లా శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ తుఫాను పరిస్థితులను పర్యవేక్షించారు. మండలాల్లో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్ పోలాకి మండలం సముద్ర తీర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను అప్రమత్తం చేసారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు జిల్లా కలెక్టర్ తోనూ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతోనూ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## ఎల్లుండి వరకు భారీ వర్షాలు: తెలంగాణ సీఎస్



తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లను సీఎస్ సోమేశ్ కుమార్ అప్రమత్తం చేశారు. సీఎం కేసీఆర్‌తో పాటు దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన అక్కడి నుంచే అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండ్రోజుల పాటు రాష్ట్రంపై గులాబ్ తుపాను ప్రభావం ఉంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టరేట్లలో సహాయక చర్యల కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



బాలాపూర్:సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ జెండా ఎగర వేయడం జరిగిందంటే దీన్దయాల్ పండిత్ స్ఫూర్తి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి పేర్కొన్నారు. మీర్ పేట్ కార్పొరేషన్లో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పెంద్యాల నరసింహ్మ ఆధ్వర్యంలో బిజెపి కోటర్స్ లో దీన్ దయాల్ ఉపధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి హాజరై దీన్ దయాల్ విగ్రహానికి పూలమాలవేసి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గల్లీ నుంచి ఢిల్లీ దాకా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందంటే దీన్ దయాల్ పండిత్ స్ఫూర్తి వలనే బిజెపికి రెండు సీట్ల నుండి 303 సీట్ల వరకుఎదిగిన ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ ప్రధాన కార్యదర్శి కోడూరు సోమేశ్వర్, మద్ది రాజశేఖర్ రెడ్డి, అనిత నాయక్, మీర్ పేట్ కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, కీసర హరినాథ్ రెడ్డి, భీమ్ రాజ్, . బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, స్థూల ప్రభాకర్, నాగరాజు, నరసింహ యాదవ్, నాగేష్ కుమార్, తుమ్మల రమేష్, కలీం, సాయి, జగన్ ముదిరాజ్, కాశీరాం యాదవ్, గోపీనాథ్ చారి, గోపాల్, దామోదర్ రెడ్డి, స్వామి కుమార్, పోలే రాజు,బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
















## బహుజనుల.... ఆర్థిక స్వావలంబనే స్నేహ మాక్స్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సి. ఇ. వో. జి. మనోరంజన్, మాస్టర్ కీ న్యూస్ ఛానల్ డైరెక్టర్స్ మాటూరి శ్రీనివాస్ రావు, అల్లాడి పున్నారావు, ఉండవల్లి శ్రీనివాసరావు, టి. శాంతారావు, డాక్టర్ వెంకటేశ్వర రావు.పరాస్ అభిమానులు, స్నేహ మాక్స్ ఇ. డి లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గులాబ్ తుఫాన్ ఎఫెక్ట్.. హైదరాబాద్ లో హై అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

జీహెచ్ఎంసీ విపత్తుల నిర్వహణ విభాగం రాబోయే మూడు రోజుల పాటు హైదరాబాద్ లో హై అలర్ట్ ప్రకటించింది. అధికారులంతా అందుబాటులో ఉండాలని.. పలు ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జీహెచ్ఎంసీ సిబ్బంది అందుబాటులో ఉండాలని.. ఫోన్ కాల్ కు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల తలెత్తిన సమస్యలు, నష్టం అనుభవాల దృష్ట్యా వరద ముంపు ప్రాంతాల్లో అత్యవసర స్థితిని ముందే అంచనా వేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నీటి నిల్వలను అంచనా వేసి అవసరమైతే నిల్వ నీటిని తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందుతు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించాల్సి వస్తే.. అందుకు అనుగుణంగా ముందుగానే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని, రవాణా సౌకర్యానికి ఇబ్బంది రాకుండా చూడాలని జీహెచ్ఎంసీ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా హెచ్చరించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

# అఖిలపక్ష పార్టీలు సెప్టెంబర్ 27న భారత్ బంద్ కు పిలుపు

బాలాపూర్:సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: వ్యవసాయ రంగం, ఆహార సరఫరా, ప్రజల ఆర్థిక వ్యవస్థ, జీవనాధారాలను, ప్రభుత్వ రంగ సంస్థలను..... కార్పొరేట్ బహుళజాతి సంస్థల రాబందులకు అప్పగించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుష్టపన్నాగాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మహాకూటమితో సెప్టెంబర్ 27న భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి దుబ్బాక రామ్ చందర్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ్ రవీంద్ర చారి, టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి రాములు యాదవ్, టీజేఎస్ దార సత్యనారాయణ, టిడిపి చేవెళ్ల పార్లమెంట్ అధ్యక్షులు సుభాష్ యాదవ్, తీన్మార్ మల్లన్న ఉద్యమం నుండి ఎడ్ల మల్లేష్, ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల నాయకులతో 27న భారత బంద్ పిలుపు శనివారం మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. సెప్టెంబర్ 27న భారత్ బంద్ కు రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా జరపడానికి ప్రతి ఒక్కరు అఖిలపక్ష నాయకులు పాల్గొనగలరు అని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ..... మోడీ ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వాలు.... రైల్వే, విద్యుత్ రంగం, వగైరా...న్ని నాశనం పట్టిస్తున్నారని ప్రతిపక్ష నాయకులందరూ డిమాండ్ చేస్తున్నది ప్రజల కోసమని అన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, అన్ని పంటలకు సీ2౦50 శాతం ప్రతిపాదిత చట్టం చేయాలని, నూతన విద్యుత్ సవరణల బిల్లు



ఉపసంహరించాలని, కార్మిక వర్గ హక్కులు కాలరాసే వెజ్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, ఆదివాసులు, తదితర పేదల సాగుచేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలినీ, ప్రభుత్వరంగ స్థలాల ప్రైవేటీకరణ ఆపాలినీ, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి. కార్పొరేట్ , ప్రవేట్ విద్యా సంస్థలను నియంత్రించాలినీ, నిత్య జీవితవసర సరుకుల ధరలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలు తగ్గించాలని, వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని అఖిలపక్ష నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు (షాడో) కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా బాల్ రెడ్డి, సిద్ధాల శ్రీశైలం, ఐతగొన భాస్కర్, సిపిఎం నాయకులు అశోక్, కిషోర్, యాదగిరి చారి, తదితరులు పాల్గొన్నారు.



## బహుజన రాజ్యాధికార జైత్రయాత్ర బీఎస్పీ భహిరంగ సభలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**బహుజన బిడ్డల్లారా రాజ్యాధికార లక్ష్యంగా పని చేయండి**

జగిత్యాల, సెప్టెంబర్, 26 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాలలో ఆదివారం సాయంత్రం మినీ స్టేడియంలో నిర్వహించిన బీఎస్పీ భహిరంగ సభ సమావేశానికి ముఖ్యాతిథిగా జాతీయ కో–ఆర్డినేటర్ రాంజీ గౌతమ్ రాజ్యసభ ఎంపీ హాజరు కాగా రాష్ట్ర కో– ఆర్డినేటర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఉద్వేగ పూర్వకంగా మాట్లాడుతూ నా రాష్ట్ర బహుజన బిడ్డల్లారా రాజ్యాధికార లక్ష్యంగా పని చేసి రాజ్యాధికారాన్ని సాదించండి అని దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి సూచించారు. తెలంగాణ రాష్ట్రం గడీల పాలనలో కూరుకుపోయిందని విద్య వైద్య ఉద్యోగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సభకు వచ్చిన అధిక జనాభా ప్రవీణ్ కుమార్ మాట్లాడే ప్రతి మాటకు హర్షధ్వనులు వ్యక్తం చేస్తూ హంగామా చేశారు. యువత ఉన్నత విద్య అభ్యసించి రోడ్లమీద తీరుగుతు హమాలి పనులకు తయారు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్నీ అతి త్వరలో సాగనంపాలని కేసీఆర్ ప్రభుత్వంపై ఆర్ఎస్పి విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ రాష్ట్ర కో–ఆర్డినేటర్స్ సదార్ల మల్లేశం దేవుళ్ళ గంగాధర్ జిల్లా ఇంచార్జి పుప్పాల లింబాద్రి జిల్లా అధ్యక్షుడు చిర్ర శంకర్ బిరుదుల లక్ష్మణ్ నక్క విజయ్ కుమార్ బత్తుల లక్ష్మణ్ బొల్లంపల్లి సంపత్ కుమార్ బింగి నరేష్ తడగొండ నాగరాజు కొల రాములు మండిగం అనిల్ గుజ్జేరి ప్రకాష్ మాదరపు సురేందర్ ఎండి సాదుల్లా బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



ఎర్రుపాలెం: సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని ఈరోజు మామునూరు గ్రామ పంచాయతీ నందు చాకలి ఐలమ్మ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మారబత్తుల మోహన్ రావు,గ్రామ కార్యదర్శి మల్లాపూర్ శ్రీనివాసరావు, సర్పంచ్ గంగారపు రాధిక, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు రజక సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్



బోనకల్: ప్రజాపాలన ప్రతినిధి 25సెప్టెంబల మండలంవరిధిలోని చోప్పకట్లపాలెం గ్రామంలో శ్రీ మల్లినాథ మహా నాగ శివాలయంలో శనివారం ఖమ్మం12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద మంత్రాలను కార్పొరేటర్ దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. శివాలయం ప్రతిష్ట మహొత్సవం శనివారం తో 41 రోజులు కావున గ్రామంలో శివపార్వతుల కళ్యాణం, అభిషేకాలు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు 20 వేల విలువచేసే పెరుగు ప్యాకెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారావు, వడ్డె ప్రసాద్, వడ్డె నరేష్, బోయినపల్లి వెంకటేశ్వర్లు,కిలారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బంద్ ను జయప్రదం చేయండి



ఎర్రుపాలెం ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 25వ తేదీ: దేశ వ్యాప్త బంద్ ను జయప్రదం చేయండి, అఖిల పక్షాల నాయకులు, ఎర్రుపాలెం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దో మందుల సామేలు మండల ప్రజలను కోరారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ ప్రైవేటు పరం చేస్తుందని. దేశానికి వెన్నుముక అయినటువంటి వ్యవసాయ రంగంలో కూడా ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానిస్తూ తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని తలపెట్టిన భారత్ బంద్ ను ప్రజలంతా సహకరించి స్వచ్ఛందంగా పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చినటు వంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.

# తెలంగాణలో ... ప్రత్యామ్నాయ శక్తి తామే

**లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ఇనుగాల భీమారావు**



సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఏ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తామే అసలైన ప్రత్యామ్నాయని లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు ఇనుగాల భీమా రావు అన్నారు. క్షేత్రస్తాయి నుంచి పార్టీని బలమైన శక్తి గా విస్తరింప జేస్తామని చెప్పారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రధాన పార్టీ లకు ధీటుగా ఎదిగి ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడతామని అన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణం విస్తరించి బలమైన శక్తిగా ఎదుగుతామన్నారు. కింది స్థాయి నుంచి కమిటి లు నియమిస్తామన్నారు. కేంద్ర మాజీ మంత్రి రాం విలాస్ పాశ్వాన్ ఆశీర్వాదంతో కేంద్ర ఫుడ్ ప్రోసెసింగ్ మంత్రి పశుపతి కుమార్ పారస్ నేతృత్వంలో జాతీయ స్థాయిలో పార్టీ బలమైన శక్తిగా ఉందని అన్నారు. తెలంగాణ అధ్యక్షుడిగా నియమించిన పశుపతి కుమార్ పారస్ కి భీమా రావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు రిటైర్డ్ డిఎస్పి మధుసూధన్ రావు సారధ్యంలో జరిగిన ఈ సమావేశంలో బర్రె ప్రకాశ్, మేకల విజయ లక్ష్మి, పార్వతి సుమిత్ర, గంగుల పూర్ణ చందర్ రజనీ, బొట్ల అబ్బయ్య , తిమ్మని గణేష్, పెద్దపులి నరేష్, పవన్ కాపు, ధనలక్ష్మీ, రషీద్, గాయిత్రి , ఆరీఫ్ మహ్మద్, సుశీల్ కుమార్ యాదవ్, తలారి చైతన్య, గుర్రం రాం మోహన్ రెడ్డి, బొల్లి సంపత్, నర్సింహా తదితరులు భీమారావును అభినందించారు.

## మధిర పట్టణ టిఆర్ఎస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మధిర, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం టిఆర్ఎస్అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు వారి ఆధ్వర్యంలో ఐలమ్మకు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఐలమ్మమ ఉద్యమకారులను గొప్పప నాయకురాలు తెలిపారు పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరావు కనుమూరు కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు పట్టణ మహిళా అధ్యక్షురాలు ముదిశెట్టి మల్లేశ్వరి కర్నాటి పద్మ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు మధిర మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చావా వేణు మధిర మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు మెండెం వెంకయ్య, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్ ఉపాధ్యక్షులు జేవీ రెడ్డి ఎస్ టి అనుబంధ అధ్యక్షులు గుగులోత్ క్రిష్ణ నాయక్ సంయుక్త కార్యదర్శి మహంకాళి శ్రీనివాసరావుప్రచార కార్యదర్శి ఆవుల రామకృష్ణ రాము 17వ వార్డు అధ్యక్షులు దొప్ప రామకృష్ణ 21 వ వార్డు అధ్యక్షులు వేల్పుల శివ ఎస్సీ సెల్ అధ్యక్షులు తుమ్మల జీవన్ కుమార్ పరిశా శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

## తక్కెళ్ళపాడు గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఎర్రుపాలెం, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని తక్కెళ్ళపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కూరపాటి సుందరమ్మ ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ గారి 126 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలురీ నాగిరెడ్డి, ఎంపీటీసీ కూరపాటి యశోద, సెక్రెటరీ %ఎ%. శ్రీనివాస్, %వీ౯ూా% జిల్లా నాయకులు కూరపాటి ప్రభాకర్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు తలుపుల విజయ్ బాబు, పెద్దలు శీలం మాధవ రెడ్డి, కూరపాటి వెంకటరత్నం,ఆశ, అంగన్వాడి, ఐకేపీ, పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద నరసింహారెడ్డి మాట్లడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం పోరాడి ఎంతో మందికి భూమి పంచి అగ్రస్థానంలో నిలిచిన వీరనారికి విరోచిత పోరాటం చేసి దున్నేవాడిదే భూమి కావాలంటు పోరాటం చేసిన ఐలమ్మ జయంతి జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార ముని శ్రీనివాస్ బూడిద పద్మమ్మ నరుడు మహేందర్ కో ఆప్షన్ సభ్యులు మడుపు గోపాల్ మరియు తెరాస నాయకులు బోసు పల్లి నందకుమార్, ఓరుగంటి నరసింహ గౌడ్, బత్తుల వెంకటేష్, బొడుసు వెంకటేష్ యాదవ్, మడుపు వెంకటేష్, బోసు పల్లి కర్ణాకర్, నడికుడి నరసింహ, నరకుడి ఆనంద్, బుట్టి మహేందర్, పో రెడ్డి రంగారెడ్డి, బోస్ పెల్లి సురేందర్, మడుపు శ్రీరాములు, మరియు కారోబార్ నరసింహ, గ్రామ ప్రజలు యువజన సంఘాలు పాల్గొన్నారు.

## గోపాల్ వాడలో బతుకమ్మ చీరల పంపిణీ



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్26, ప్రజాపాలన :మంచిర్యాల పురపాలక సంఘం పరిధిలోని గోపాల్ వాడలో ఆదివారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ వాడ, గాంధీనగర్ ప్రాంతాల్లో దాదాపు 600 మంది మహిళలకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొక్కిరాల సురేఖ పంపిణీ చేశారు. అలాగే మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,12,13,14,15,16 వార్డులలో చీరల పంపిణి కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పర్వదినం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి ,మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వేములపల్లి సంజీవ్, వార్డు కౌన్సిలర్ సల్ల మహేష్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగమవుతున్న టాయ్‌లెట్‌లు



అమీర్ పేట్, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి:అమీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బయో టాయ్ లెట్ ల పరిస్థితి ఇది.ఇంత ఖర్చు చేసి ప్రజల సౌకర్యార్థం పెట్టిన ఈ బయో టాయ్ లెట్ లు ఇలా నిరుపయోగంగా పడిఉండడం దేనికి సంకేతం. ఇది నిర్వహణ బాధ్యతలు మరిచిన ప్రభుత్వం, అధికారులది తప్పా లేక ఇష్టారాజ్యంగా నిరుపయోగంగా పడి ఉండేలా వాడుతున్న ప్రజలది తప్పా?

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




చేవెళ్ల, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: మండలం దేవుని ఎర్రవల్లి గ్రామంలోని కమాల్ రెడ్డి ఫామ్ హౌస్ లో 1992–93–బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.తాము చదివిన పాఠశాలకు చేదోడు వాదోడుగా నిలుస్తామని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పాఠశాలలో చదువుతున్న సమయంలో జరిగిన వాటిని గుర్తుకు తెచ్చుకున్నారు. ప్రస్తుత తమ కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాల్గారి లక్ష్మారెడ్డి, కనకమామిడి తిరుపతి రెడ్డి, బండారి వెంకట్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కడమంచి నారాయణదాస్, వడ్ల శ్రీనివాసాచారి, దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ శ్యామలయ్య, చేవెళ్ల వార్డు మెంబర్ శోభ, బి. జంగయ్య గౌడ్, మంగలి రాములు, పాల్గొన్నారు.

## డాక్టర్ వసంతమ్మగారి సేవాసదనము లో అన్నదానం



మధిర సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: గడ్డం నరసింహ నాయుడు పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు గడ్డం రమేష్ జ్యోతి ఈరోజు డాక్టర్ వసంతమ్మ సేవా సదనం మానసిక దివ్యాంగుల వసతి గృహం నందు ఈరోజు అన్న వితరణ చేశారు ఈ సందర్భంగా గడ్డం రమేష్ జ్యోతి మాట్లాడుతూ మా కుమారుడి పుట్టినరోజు నాడు ఆర్భాటాలకు పోయిడబ్బు ఖర్చు పెట్టే బదులు మానసిక దివ్యాంగులకు అన్నదానం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారుఈ సందర్భంగాసేవాసదనము డైరెక్టర్ డాక్టర్ కె. %ంష్ట్రవవశ్రీఖ% రామ్ మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 27, సెప్టెంబరు 2021

# సంక్షోభానికి రాజకీయ స్పందన

రాజకీయపార్టీలు తమ చారిత్రక బాధ్యతగా ఒక ప్రత్యామ్నాయ సంక్షేమ కేంద్రిత ప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు రూపకల్పన చేయగలవా అన్నది ప్రశ్నార్థకమే. ఈ జరూరు కర్తవ్యాన్ని అవి నిర్వహించకపోతే రైతాంగం, శ్రామికులు, యువత, పేద ప్రజలు ఏ ప్రత్యామ్నాయాన్ని ముందుకు తెస్తారన్నది భారతచరిత్ర ఎదురుచూస్తున్న ప్రశ్న. చరిత్రలో ప్రజల సృజనాత్మక పాత్రను మనం తక్కువ అంచనా వేయలేము. భారత్‌లో సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనా అమలై మూడు దశాబ్దాలు దాటుతున్నది. ఇప్పుడు అది ఇంకా తీవ్రతను సంతరించుకుంది. స్వాతంత్ర్యం తర్వాత మొదటి మూడు దశాబ్దాలు ప్రజా సంక్షేమం దృష్ట్యా కొంతవరకు విధాన నిర్ణయాలు జరిగేవి. దేశంలో పెట్టుబడి, మార్కెట్ తమ విస్తరణ కోసం కూడా రాజ్యవ్యవస్థ మీద ఆధారపడడం వల్ల రాజ్యం విద్య, వైద్యం, రవాణా, కమ్యూనికేషన్స్, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ వంటి అన్ని రంగాల–లోనూ బొగ్గు, ఇనుము లాంటి కీలక ముడిపదార్థాల పెంపుదలల్లోనూ చొరవ తీసుకొని ఆర్థికాభివృద్ధికి దోహదపడింది. దీనినే చాలా మంది 'సోషలిస్టు అభివృద్ధి నమూనా'గా కూడా పరిగణించారు. వ్యవసాయరంగంలో కూడా భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని, దాంతో పాటు విద్యుత్ ఉత్పత్తి లాంటి బాధ్యతలను ప్రభుత్వం చేపట్టింది. అయితే భూసంస్కరణలను నిర్లక్ష్యం చేసింది. వాటితో సమకూరగల దీర్ఘకాలిక ప్రయోజనాలను పట్టించుకోలేదు. అభివృద్ధి చెందిన కొన్ని దేశాలు భూసంస్కరణలతోనే అభివృద్ధిని సాధించాయి. అందుకే మన ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపట్టినా వృద్ధి రేటు 2.5 శాతం దాటలేదు. రానురాను దేశం వేగంగా అభివృద్ధి చెందడం లేదని ఒకవైపు, అలాగే సమాజంలో ముఖ్యంగా యువతకు తగినన్ని అవకాశాలు రావడం లేదని మరోవైపు అసంతృప్తి పెరిగిన మాట కూడా వాస్తవం. 1980లలో అభివృద్ధి దిశను అందుకోసం మార్చాలని పెట్టుబడిని ప్రోత్సహించాలనే ఆలోచనలు ప్రారంభం కావడంతో దేశీయ మార్కెట్‌ను, అంతర్జాతీయ మార్కెట్‌తో ముడివేస్తే వృద్ధి పుంజుకుంటుందని భావించారు. దిశ మార్చడంతో 1980లలో వృద్ధిరేటు దాదాపు 5.6 శాతానికి చేరుకుంది. వృద్ధిరేటు పెరిగిన దశాబ్దంలోనే దేశీయ ఆర్థికవ్యవస్థ 'చెల్లింపుల తారతమ్యం' (బ్యాలన్స్ ఆఫ్ పేమెంట్స్) సంక్షోభంలో పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ తన విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ సంక్షోభాన్ని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ వైవి రెడ్డి తన ఆత్మకథలో బాగా వివరించారు. రిజర్వ్‌బ్యాంక్‌లో నిలువ ఉన్న బంగారాన్ని అంతర్జాతీయ మార్కెట్‌కు తరలించవలసి వచ్చింది. ఈ సంక్షోభానికి మూలకారణాలను వెతికే బదులు పెట్టుబడిదారీ అభివృద్ధి తప్ప వేరే మార్గం లేదని, దేశంలో తగినంత పెట్టుబడి లేనందున అంతర్జాతీయ పెట్టుబడిని ఆహ్వానించాలని భావించి అంతకుముందు దేశీయ పెట్టుబడికి ఉన్న రక్షణలన్నింటినీ తొలగిస్తూ వచ్చారు. అంతర్జాతీయ ద్రవ్యసంస్థల నుంచి భారీగా రుణాలు తీసుకున్నారు. ఈ రుణాలు చాలా షరతులు పెట్టి ఇచ్చినవి. ఈ షరతుల వల్ల అన్ని రంగాలని ప్రైవేటుకు, అంటే మార్కెట్‌కు అప్పచెప్పాలని ఒత్తిడి పెరగడంతో మొదట్లో మూడు దశాబ్దాలు దేశం నిర్మించుకున్న భిన్న రంగాలను ప్రైవేటుకు అప్ప చెప్పారు. వీటితో బాటు సేవారంగం విద్య, వైద్యం, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్ రంగాలలో ప్రైవేటు పెట్టుబడిని ప్రోత్సహించారు. ఆ ప్రక్రియ ఎక్కడా ఆగే సూచనలు కన్పించడం లేదు. 1990లలో పీవీ నరసింహారావు ప్రోత్సహించిన ఈ కార్పొరేటీకరణ 21 శతాబ్దంలో వేగాన్ని పుంజుకుంది. 2004 నుండి 2014 మధ్య దశాబ్దకాలం మార్కెట్‌కు విపరీతమైన స్వేచ్ఛ కల్పించడమే కాక, రాజ్యం మార్కెట్‌కు కావలసిన సదుపాయాలు కల్పిస్తూ, చట్టాలను దానికి అనుకూలంగా మారుస్తూ వచ్చింది. అయినా ఇంకా వేగం పెంచాలని, ప్రభుత్వంలో అవినీతి పెరిగి సత్వర పెరుగుదలకు అడ్డుపడుతున్నదని ఒక అవినీతి వ్యతిరేక ఉద్యమమే జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మీద కార్పొరేట్‌లు మూకుమ్మడి దాడి చేయడంతో 2014లో కాంగ్రెస్ ఓడిపోయింది. కాంగ్రెస్ స్థానంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఓటమిని సమగ్రంగా ఎవ్వరూ విశ్లేషించలేదు. ఆ పార్టీకి ప్రజలు వ్యతిరేకంగా ఓటు వేయడాన్ని లోతుగా గమనిస్తే, సంక్షేమం నుంచి రాజ్యం తప్పుకోవడంతో దేశంలో పెరిగిన అసంతృప్తి దాని ఓటమికి ఒక బలమైన కారణమని భావించవచ్చు. దీనికి తోడు ఈ అభివృద్ధిలో అసమానతలు విపరీతంగా పెరగడం ఒక అనివార్య పర్యవసానం. కాంగ్రెస్ కొన్ని ప్రజానుకూలమైన చట్టాల ద్వారా విద్యాహక్కు కల్పించి గ్రామీణ ఉపాధి పథకం వంటివి అమలు చేసినా ఆ పార్టీ కార్పొరేట్ ప్రచార హోరును తట్టుకుని వాటి గురించి ఎన్నికలలో ప్రచారం చేసుకోలేకపోయింది. అంతేకాక కార్పొరేట్ పెట్టుబడితో పుంజుకున్న ఎలక్ట్రానిక్ మీడియా విపరీతంగా విస్తరించి రాజకీయ ప్రచారాన్ని ఒక కొత్తస్థాయికి తీసుకెళ్లింది. కార్పొరేటు రంగం తన లాభాల వేటలో వ్యవసాయ రంగాన్ని వదులుకోదు. కార్పొరేట్ల ప్రవేశాన్ని, దాని పర్యవసానాన్ని ఈ దేశ రైతాంగం బాగానే పసిగట్టారు. రైతాంగ ప్రతిఘటన రానురాను అందరినీ ఆశ్చర్యపరచే స్థాయికి చేరుకుంది. పాశ్చాత్యదేశాలలో వ్యవసాయ కార్పొరేటీకరణ చాలా సునాయసంగా జరిగింది. కాని మనదేశంలో సగం జనాభా ఆధారపడ్డ వ్యవసాయరంగ పరిస్థితి భిన్నమైంది. అందుకే రైతాంగం కార్పొరేట్ అభివృద్ధి నమూనా మూలాలను ప్రశ్నిస్తోంది. రాజకీయపార్టీలు ఏవీ కూడా ఈ సాహసాన్ని చేయలేకపోయాయి. అందుకే మొదటి నుంచి రైతాంగం అన్ని రాజకీయపార్టీలను చాలా దూరంగా ఉంచింది. ఒక వైపు రైతాంగం ప్రతిఘటన తీవ్రతరమవుతున్న సందర్భంలోనే కేంద్రప్రభుత్వం అన్ని ప్రభుత్వరంగ సంస్థలను మార్కెట్‌లో దాదాపు అమ్మకానికి పెట్టింది. ఐదారు దశాబ్దాలుగా ఈ దేశ కార్మికులు, ఇంజనీర్లు, ఇతర నిపుణులు తమ శక్తిని ధారవోసి నిర్మించుకున్న సంస్థలు అవి. లక్షలాది మందికి అవకాశాలు కల్పించి దేశ సంపదను, ప్రజా సంక్షేమాన్ని పెంచిన సంస్థలు అవి. వాటిని ఇంత నిర్దాక్షిణ్యంగా అమ్మడం కార్పొరేటీకరణ కీలక దశే కావచ్చు, కానీ దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. బలహీనవర్గాల యువతకు రిజర్వేషన్ల ద్వారా సామాజికన్యాయాన్ని అందించి, ప్రజా సంక్షేమానికి తోడ్పడ్డ ఈ సంస్థలను మార్కెట్‌కు అప్పచెపితే ఇప్పటిదాకా కొంతైనా న్యాయం పొందిన బలహీనవర్గాల పరిస్థితి ఏమిటి? సంక్షేమభావన ఏమైనట్టు? ఇదీ, ఈ నెల 27న భారత్‌బంద్‌కు ఉన్న చారిత్రక నేపథ్యం. ఇంతకాలంగా దాదాపు ఏమి చేయాలో తోచని పరిస్థితిలో ఉన్న రాజకీయపార్టీలు తమలో ఎన్ని అంతర్గత విబేధాలు, వైరుధ్యాలు ఉన్నా వాటిని పక్కకు పెట్టి పందొమ్మిది పార్టీలు కలసి ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. తెలంగాణలో ఎనిమిది పార్టీలు కలిసి ప్రతిఘటనకు పిలుపునిచ్చాయి. వాళ్లు ఇలా కలవడమన్నది సమాజ ఒత్తిడి వల్లే అని భావించాలి. ముఖ్యంగా రైతాంగం, అలాగే ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, దీనితో బాటు దాదాపు మూడున్నర కోట్ల మంది చదువుకున్న నిరుద్యోగులు ఈ చలనానికి మరో కారణం. కరోనా వైరస్ గత జబ్బుల్లా కాక ప్రతి మనిషిని భయపెట్టింది. రాజ్యం వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు ఎదుర్కొన్న భయానక అనుభవం మళ్లీ చరిత్రలో ఎప్పుడూ పునరావృత్తం కాకూడదు. లక్షల మంది చనిపోయారు. ఆరోగ్యానికి ఒక భద్రత కల్పించే వాతావరణమే లేదు. ఇంత తీవ్ర ఆర్థిక అసమానతలు ఉన్న దేశంలో ఇలాంటి భయంకరమైన ఆరోగ్య సమస్యకు, కార్పొరేట్ సంస్థలు ఏమీ చేయలేకపోయాయి. చేయాలనే సంకల్పం కూడా వాళ్ళకు లేదు. ప్రధానమంత్రి లాక్‌డౌన్ ప్రకటిస్తే కార్మికులు పడ్డ కష్టాలను కళ్ళారా చూశాం. రాజ్యం తన పాత్రను కుదించుకోవడం వల్ల ఒక నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. సమాజం మొత్తం ఒక దుఃఖమయ అనుభవంలో నుంచి ప్రయాణిస్తున్న సందర్భంలో ఈ అసంతృప్తి రాజకీయపార్టీలను ఒక దగ్గరకు తీసుకువచ్చింది. ఒకరకంగా రాజకీయపార్టీలు ఇప్పుడు దేశంలో నెలకొన్న పరిస్థితికి స్పందనగా ఈ 'భారత్ బంద్'కు పిలుపునిచ్చాయి. ఈ మార్పు ఆహ్వానించవలసిందే. కాని రాజకీయపార్టీలు తమ చారిత్రక బాధ్యతగా ఒక ప్రత్యామ్నాయ సంక్షేమ కేంద్రిత ప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు రూపకల్పన చేయగలవా అన్నది ప్రశ్నార్థకమే. అత్యవసరమైన ఈ పాత్రను అవి నిర్వహించకపోతే రైతాంగం, శ్రామికులు, యువత, పేద ప్రజలు ఏ ప్రత్యామ్నాయాన్ని ముందుకు తెస్తారన్నది భారత చరిత్ర ఎదురుచూస్తున్న ప్రశ్న. చరిత్రలో ప్రజల సృజనాత్మక పాత్రను మనం తక్కువ అంచనా వేయలేము.



## చిదిమేస్తున్నారు ...

చట్టాలు చతికిలబడుతున్నాయా
కొత్త చట్టాలు అక్కరకు రాకున్నాయా
తాగిన మైకం ముసుగు వేసుకుంటున్నారా
చాక్లెట్ ఆశకు ప్రాణం, మానం బలి ఇస్తున్నారా
బయట పడేవి కొన్నే అయితే
జరిగే ఘోరాలకు
అడ్డుకట్ట వేయలేమా
మృగాల ఉన్మాదానికి
ఫుల్‌స్టాప్ పెట్టే నాథుడే లేడా
కఠిన శిక్షలు అమలు చేయలేమా
భారతీయులకు ఈ మకిలం
అంటుజాఢ్యమే కాదా
అభం శుభం తెలియని చిన్నారుల
చుట్టూ తెలియని మాయ పొర ఒకటి
ఆవరించి ఉన్న నరకం
పద్మవ్యూహంలో పసికందులు
సమిధలు అవుతున్నా
పాలితుల కంటి తుడుపు చర్యలు
నామ్ కే వాస్తేనా
జాలి, దయ చూపొద్దు సారూ
జీవితాంతం జైలే వాళ్లకి తగిన శిక్ష
మారితీరుతారా సరి... మారని మృగాలకు
అండమాన్ జైలు జీవిత ఖైదు విధించండి
చిదిమేసేవాళ్ళను చీల్చి చెండాడాలి
తప్పు చేసిన భయంతో రోజురోజుకు
పదే పదే తలుచుకుని కుళ్ళి కుళ్ళి చావాలి.

# మేధావుల్లోనూ అవగాహనారాహిత్యమా!

వార్తలలో ఘటనలు, విశేషాలు ఉన్నప్పుడు కాస్త భావస్ఫోరకంగా చెప్పవచ్చు. కానీ తామే సంచలనాన్ని సృష్టిస్తున్నట్లు వార్తలను ప్రజల ముందుంచడం, వార్తావిశేషాల కార్యక్రమాలను రూపొందించడం వంటి పనులు టీఆర్పీ రేటింగ్‌కు ఉపయోగపడతాయని భావిస్తున్నవారు భాషకు జరిగే నష్టాన్ని తెలుసుకోవడం లేదు. తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి, తెలుగు సమాజానికి బాధ్యత ఉన్నట్లే పత్రికల వారికీ, దృశ్యమాధ్యమాల వారికీ బాధ్యత ఉంది. దాన్ని ఛానెళ్ళు విస్మరించకూడదు. ఈనెల 12వ తేదీన 'భాషానిష్ఠలేని తెలుగు ఛానళ్ళ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో రాసిన వ్యాసానికి ప్రతివాదంగా గోవిందరాజు చక్రధర్ వ్యాసం 19వ తేదీన వచ్చింది. నేటి ఛానళ్ళలో ఇంగ్లీషుమయంగా వస్తున్న వార్తలను, వాటిని నాటకీయంగా, ప్రదర్శనాత్మకంగా అందించడాన్ని ఆయన సమర్థించారు. ఈ దృష్ట్యా ఆయన ఆలోచనలపై తిరిగి రాయవలసిన అవసరం ఏర్పడింది. కోస్తాఆంధ్ర ప్రాంతపు మాండలిక భాష ప్రామాణిక భాష ఎందుకు అయిందో ఇతర మాండలికాలు ఎందుకు కాలేదో చక్రధర్ సరిగ్గానే అంచనా వేశారు. అయితే ఇటీవలి కాలంలో తెలుగు ఛానళ్లలో భాష పట్ల శ్రద్ధ చూపకపోవడం వార్తారచన, వార్తా నివేదనలో విచ్చలవిడిగా అవసరానికి మించి ఇంగ్లీషు వినియోగించడం, అదే ఫేషన్ అనుకునేలా వార్తలను, ఇతర కార్యక్రమాలను యాంకరీమణులు వీక్షకులముందు ప్రదర్శించడం ఆయనకు సమర్థనీయంగా ఎందుకు అనిపించిందో ఆశ్చర్యంగా ఉంది. ఇటీవలి కాలంలో మాధ్యమాలలో కనబడుతున్న భాషా అశ్రద్ధ వల్ల తెలుగుకు రాబోయే ప్రమాదం గురించి కానీ, నేటి భాషాచాలనం పరిస్థితి గురించి కానీ చక్రధర్‌కు అర్థం కాలేదని స్పష్టంగా తెలుస్తోంది. ఈ సందర్భంగా సామాజిక భాషా శాస్త్రం చెప్పే కొన్ని ఆలోచనలను ఇక్కడ ప్రస్తావించాలి. ఏ భాషకు కూడా అంతర్గతంగా గొప్ప, తక్కువ అనే విలువలు ఉండవు. మనుషులు లేదా ఆయా సమాజాలే ఆయా భాషలకు విలువలను తెస్తాయి, ఆపాదిస్తాయి. పైన చక్రధర్ చెప్పిన ప్రామాణిక భాషగా ఒక మాండలికం కావడం, మరొకటి కాకపోవడం అలాంటిదే. రెండు భాషాసమాజాలు ఒక చోట కలిసి జీవించేటప్పుడు ఆ రెండు భాషల పదాలు కలిసిపోతాయి. భారతీయ భాషలలోని ఒక భాష పదాలు మరొక భాషలో ఉండడానికి కారణం ఇదే. కానీ ఇంగ్లీషు పదాలు చేరడానికి భిన్నమైన చరిత్ర ఉంది. ఇక్కడ ఇంగ్లీషు ప్రజలు మనతో కలిసి నివసించలేదు. ఇక్కడికి వచ్చిన అధికారుల ద్వారా అది అధికార భాషగా ఎన్నో దశాబ్దాలు ఉండడం వల్ల, ఇంగ్లీషు చదువుల వల్ల విద్యావంతుల భాషలో అది చేరింది. రేడియో మాధ్యమం, పత్రికల ద్వారా ఐదారు దశాబ్దాల క్రితమే ఇంగ్లీషు పదాలు తెలుగులో చేరాయి. తెలుగులో ప్రజల వ్యవహారంలో స్థిరపడిన ఇంగ్లీషు పదాలతో కలిపి వార్తలు చెప్పవద్దని, ప్రసారం చేయవద్దని నేను కానీ మరొకరు కానీ చెప్పడం లేదు. కానీ టీవీ మాధ్యమంలో ఇలా ప్రజల వ్యవహారానికి మాత్రమే పరిమితమై వార్తలు రూపొందడంలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో కొత్త సాంకేతిక విజ్ఞానం కొత్త ప్రసారసాధనాల ద్వారా అతివేగంగా వార్తలు అందడం కారణంగా ప్రతిరోజు కొన్ని వందల ఇంగ్లీషుపదాలు అంతర్జాతీయ సమాజం నుంచి తెలుగు ఇతర భారతీయ భాషలలోనికి వస్తున్నాయి. ఒక ఉదాహరణ చూద్దాం. కరోనా వచ్చింది. కరోనా చుట్టూ ఎంతో పదజాలం ఇంగ్లీషు నుంచి ఇతర భారతీయ భాషలలోకి వచ్చింది. కరోనా అనేది ఒక జబ్బుపేరు. దాన్ని అలాగే వాడదాం. కానీ ఐసోలేషన్, హోమ్ ఐసోలేషన్, క్వారంటైన్, వ్యాక్సినేషన్, వ్యాక్సిన్, మ్యుటేషన్, డబుల్ మ్యుటేషన్, డోస్, ఫస్ట్‌వేవ్, సెకండ్‌వేవ్, పాండమిక్.. ఇలా ఇంకా చాలా పదాలు మొట్టమొదటగా వార్తాసంస్థలకే చేరతాయి. వాటి ద్వారా టీవీ మాధ్యమాల నుంచి, పత్రికల నుంచి ప్రజలకు చేరతాయి. కానీ ఇలా ప్రతిరోజు వచ్చే ఇంగ్లీషుపదాలు అన్నింటిని ప్రజలకు బట్వాడా చేసే మాధ్యమాలు ప్రధానంగా టీవీ ఛానెళ్ళు. ఇవి తెలుగులో వార్తలు అందించాలని అనుకుంటే ఈ పదాలను ఎంతవరకు వీలైతే అంతవరకు తెలుగులోనికి అనువదించి వార్తలలో అందించాలి. కరోనా పదాన్ని అనువదించమనడం లేదు. జనవ్యవహారంలో ఎప్పుడో స్థిరపడిన పదాల గురించి మనం ఇక్కడ మాట్లాడడం లేదు, అలాంటి ఇంగ్లీషు పదాలను వాడవద్దని అనడం లేదు. కానీ కొత్తగా వస్తున్న సాంకేతికత, దానిచుట్టూ వచ్చిన పదాలను చాలావరకు అనువదించి ప్రజలకు అందించవచ్చు. తమిళం, కన్నడం, కొంతవరకు హిందీ ఈ పని చేస్తున్నాయి. తమిళ పత్రికలు అనువాదం విషయంలో అనుమానం వస్తే అక్కడి తమిళ భాషాసంస్థలను సంప్రదిస్తాయని తెలిసింది. హిందీ వారు కూడా కేంద్రప్రభుత్వం సంస్థ %జూు%ని సంప్రదించే అలవాటుందని తెలుస్తోంది. కాని తెలుగు ఛానెళ్లు ఈ పని చేయడం లేదు, అలాంటి అధికారిక సంస్థలూ లేవు. వీలైనంత వరకు తమ వద్దకు వచ్చిన ఇంగ్లీషు పదాలను అనువాదం చేసే ప్రయత్నం చేయకుండా యథాతథంగా జనాలమీదికి తోసేస్తున్నారు. జనం వాటిని స్వీకరించి వాడుతున్నారు. దీన్ని చూసి చక్రధర్ లాంటి విద్యావంతులే జనంలో వాడుకలో ఉన్నవాటిని ఛానెళ్ళు వాడుతున్నట్లు భ్రమపడుతున్నారు. ఇది సరికాదు. వారి అవగాహన తప్పు. ప్రతి తెలుగు ఛానల్, ప్రతి తెలుగు పత్రికకు ప్రధానమైన జీవన వనరు తెలుగు భాష. కాబట్టి భాష పట్ల ఛానళ్లకు, పత్రికలకు బాధ్యత ఉంది. ఆధునిక భాషావికాసంలో వీటి పాత్ర చాలా ఉంది. కొత్తగా అంతర్జాతీయ సమాజం నుంచి మనకు చేరే పదాలను వార్తలలో వీలైనంతవరకు తెలుగులో అనువదించి ప్రజలకు అందించవలసిన బాధ్యత, తద్వారా భాషావికాసానికి తోడ్పడవలసిన బాధ్యత ఛానళ్లకు, పత్రికలకు ఉంది. ప్రజల వ్యవహారంలో స్థిరపడిన ఇంగ్లీషు పదాలను ఇంకా ఇతర అన్యదేశ్యపదాలను వాడవద్దనే మూర?త్వం ఏ భాషావేత్తకూ లేదు. 'వెల్ కమ్ టు న్యూస్', 'షార్ట్‌బ్రేక్', 'వెల్‌కమ్ బ్యాక్', 'స్టేట్యూన్డ్' అని తెలుగు వార్తలు చెప్పే వారు జన వ్యవహారాన్ని చెబుతున్నారా? ఇలా అనమని జనం చెప్పారా? వీటికి తెలుగు పదాలు హాయిగా కొన్ని ఛానళ్ళు వాడుతున్నాయి కదా. ఇలా విచ్చలవిడిగా ఇంగ్లీషుపదాలు అవసరం లేని ప్రతిచోటా వాడడం, ఇదే ఫ్యాషన్ అనుకునేలా ప్రజలకు చెప్పడం, తప్పనిసరిగా వదిలివేయాలి. వార్తలలో ఘటనలు, విశేషాలు ఉన్నప్పుడు కాస్త భావస్ఫోరకంగా చెప్పవచ్చు. దాన్ని కాదనరు కానీ ఆ బాధను అంత విపరీతంగా నటించి చెప్పడం, కేకలు వేసినట్లు మాట్లాడడం, ఏదో తామే సంచలనాన్ని సృష్టిస్తున్నట్లు వార్తలను ప్రజల ముందుంచడం, వార్తావిశేషాల కార్యక్రమాలను రూపొందించడం వంటి పనులు టీఆర్పీ రేటింగ్‌కు ఉపయోగపడతాయి అని భావిస్తున్నారే కానీ, భాష పట్ల జరిగే నష్టాన్ని తెలుసుకోవడం లేదు. ఇక చక్రధర్ చేసిన గంగవ్వ ప్రస్తావన కొన్ని ఇతర అంశాలు అసందర్భాలు. అవగాహన లేకపోవడమే. పరిపాలనలో తెలుగు లేక చదువులోనూ తెలుగు లేకపోతే పది కోట్లమంది మాట్లాడే తెలుగు చచ్చిపోదు, నిజమే కానీ పది సంవత్సరాలలో తెలుగు చదవడం, రాయడం రాని తరం తయారవుతుంది. అప్పుడు తెలుగు పత్రికలు మూతపడవలసిందే. తెలుగు ఛానళ్ల ఉనికి కూడా ఎలా ఉంటుందో అవి ఆలోచించుకోవాలి. కాబట్టి తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి, తెలుగు సమాజానికి బాధ్యత ఉన్నట్లే పత్రికల వారికి, దృశ్యమాధ్యమాల వారికి బాధ్యత ఉంది. దాన్ని ఛానెళ్ళు విస్మరించకూడదు. మేధావులు ఈ వాస్తవాలను గ్రహించాలి.



# మహిళా శక్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

## చేవెళ్ల లో జరిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సభితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారంనాడు రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 126 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య తో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ గావించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం ఏంతో చరిత్రాత్మకమని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎప్పుడూ సబ్బండ వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. చదువు లేకున్నా చాకలి ఐలమ్మ ఆ రోజుల్లో పెత్తందారుల్లో దడ పుట్టించి పోరాడిన మహిళ అని కొనియాడారు. పేద ప్రజల కోసం భూమి కోసం భుక్తి కోసం వీరోచితంగా పోరాడిన వీరవనిత అని తెలిపారు. మహిళలు ఆమె ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. రజకులు మారుతున్న కాలానుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు చదువు ఒక్కటే ఆయుధమని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రజకుల కోసం నాయీ బ్రాహ్మణులకోసం వారి సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మరుగున పడ్డ మహనీయుల ఉత్సవాలను గౌరవంగా అధికారికంగా నిర్వహించేందుకు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని అందరికి సంతోష దాయకమని పేర్కొన్నారు. రజకులకు న్యాయం చేసేందుకే బసవరాజు సారయ్య కు ఎమ్మెల్సీ ఇచ్చి న ఘనత ముఖ్యమంత్రిదని అన్నారు. రజకుల అభివృద్ధి కొసం తమ ప్రభుత్వ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. తన భర్త దివంగత ఇంద్రారెడ్డి తెలంగాణ ఉద్యమంలో భాగంగా అప్పట్లో తెలంగాణ చరిత్ర గురించి చెప్పేవారని అలాగే చరిత్ర పుస్తకాలు కూడా చదివానని చెప్పుకొచ్చారు. అప్పుడే చాకలి ఐలమ్మ చరిత్ర తెలుసుకున్నానని వివరించారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్క మహిళ ముందడుగు వేయాలని కోరారు.

చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను కొనియాడారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా మహనీయుల ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని అనుకోలేదని ఆ ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. చాకలి ఐలమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన రజక ఉత్సవాల కమిటీ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆంజయ్య, రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ గాని కృష్ణ మూర్తి, చేవెళ్ళ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, చేవెళ్ళ జడ్పీటీసీ మలతీ కృష్ణారెడ్డి, చేవెళ్ళ ఎంపీటీసీలు వసంతం, గుండాల రాములు, చేవెళ్ల మండల టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి పడాల ప్రభాకర్, దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాలరాజ్, ఆల్ ఇండియా అంబెడ్కర్ సంఘం కార్యదర్శి కట్టెల మల్లేశం , సహాయ కార్యదర్శి బేగరి రాజు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాలిముడి ప్రాజెక్టును సందర్శించిన మద్దెల ప్రసాదరావు, చెన్నారెడ్డి



మధిర టౌన్ సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: మధిర నియోజకవర్గం లోని మధిర, బోనకల్లు మండలాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు మధిర మండలం జాలిముడి గ్రామం వద్ద వైరా నదిపై నిర్మించిన జాలిముడి ప్రాజెక్ట్ కాలువల పనులను తక్షణమే పూర్తిచేయాలని, వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల ప్రసాదరావు శీలం చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వారు జాలిముడి ప్రాజెక్టును పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జాలిముడి ప్రాజెక్ట నిర్మాణం కోసం 29.30 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వారు తెలిపారు. ప్రాజెక్ట సకాలంలో పూర్తయినా ప్రాజెక్టుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన కుడి,ఎడమ కాల్వల నిర్మాణ పనులు పన్నెండు సంవత్సరాలు అవుతున్న పూర్తి కాకపోవడం శోషనీయం అన్నారు. అంతేకాకుండా జాలిముడి ప్రాజెక్ట వ్యయాన్ని గత సంవత్సరం ఆగస్టు 26న రాష్ట్ర నీటి పారుదల ముఖ్య కార్యదర్శి రజిత్ కుమార్ 76.74 కోట్ల రూపాయలకు పెంచినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ అలసత్వం వలన కాలువల నిర్మాణ పనుల్లో జాప్యం జరిగి నియోజకవర్గంలో ఉన్న రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అదేవిధంగా మధిర మండలం మహాదేవపురం గ్రామంలో 2017 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 12.30 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసిందన్నారు. దానికి ఆ నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరావు శంకుస్థాపన చేశారని, దాదాపు నాలుగేళ్ల అవుతున్న మహాదేవపురం ఎత్తిపోతల పథకం నేటికీ పూర్తి కాలేదని వారు ఆరోపించారు. మధిర మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వైరా నదిపై మధిర శివాలయం వద్ద లిఫ్ట్ కం బ్రిడ్జి నిర్మిస్తామని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కానీ ఇప్పుడు మధిర శివాలయం వద్ద వైరా నదిపై కేవలం ఎత్తిపోతల పథకం మాత్రమే నిర్మిస్తున్నారని, దీనివల్ల రైతులకు గాని ప్రజలకు గాని ఉపయోగం లేదని తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేకపోగా, వరదలు వస్తే మధిర లోని లోతట్టు ప్రాంతం మునిగిపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలోచన చేసి మధిర శివాలయం వద్ద నిర్మించే ఎత్తిపోతల పథకానికి ఇరువైపులా రక్షణ గోడలు కట్టాలని వారు సూచించారు. రైతు సంక్షేమం అని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వం మధిర మండలం మహాదేవపురం ఎత్తిపోతల పథకాన్ని, జాలిముడి కాలవుల నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పదేళ్లుగా జాలిముడి ప్రాజెక్ట కాలువల నిర్మాణ పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతుందో అధికారులు బహిరంగ పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ బోనకల్లు మండల అధ్యక్షులు మౌలానా వేమిరెడ్డి రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకలు



మంచిర్యల బ్యూరో, సెప్టెంబర్ 26, ప్రజాపాలన : వీరనారి చాకలి ఐలమ్మ 126వ జయంతి ని జిల్లా అంతట ఘనంగా జరుపుకు న్నారు. ఆమె చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులోని అమరవీరుల స్థూపం దగ్గర వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐలమ్మ ఆనాటి రజాకార్ల ఆగడాలను అరికట్టడంలో లో వీరనారిగా ఆమె చేసిన పోరాటం నేటి మహిళా సమాజానికి స్ఫూర్తిదాయకం అని కోనియాడారు. ఆమె జీవిత చరిత్రను పాఠ్య అంశాల్లో చేర్చాలని, ఆమె విగ్రహాన్ని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ జాగృతి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, కార్యదర్శి గుమ్మల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు మేంత్యాల సంతోష్, వైద్య భాస్కర్, ఎడ్ల పున్నం , కార్యదర్శి కీర్తి బిక్షపతి, ప్రచార కార్యదర్శి నగునూరి లక్ష్మణ్, కార్యనిర్వాహక కార్యదర్శి బద్ది శ్రీను, యువ నాయకులు మాచర్ల సదానందం, సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్, పట్టణ మహిళా నాయకురాలు భీమరి విజయ, పట్టణ కార్యవర్గ సభ్యులు కుదురుపాక రవీందర్, సీనియర్ నాయకులు దూలం రాజేందర్, చింతకింది తిరుపతి , చదువుల వినోద్ , ఆర్ ఎందుల రాజేశం , ముచ్చుకుర్తి భూమేష్, వెంకటేశ్వర్లు , విజయ భాస్కర్ వేల్పుల సత్యం ,శ్రీనివాస్ నీలం శంకర్ ,దామోదర్, క్రాంతి, సిహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జన్నారం లో రజక సంఘం ఆద్వర్యంలో..

వీరనారి చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకల్ని రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన్నారం జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, జన్నారం ఎంపీపీ మా దాడి సరోజిని, పొనకల్ సర్పంచి జక్కు భూమేష్, ఉట్నూర్ జడ్పిటిసి చారులత లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్ ,రజక సంఘం మండల అధ్యక్షులు ముకేరా మల్లేష్, పట్టణ అధ్యక్షులు కొదురుపాక కొమురయ్య, నల్లూరు చందు, నల్లూరి పెద్దన్న , పానగంటి నరేష్ , పానుగంటి సత్తన్న , దారాజుల చందు , కొదురుపాక నరేష్ ,

రామకృష్ణాపూర్ లో.....

చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకలు మంచిర్యాల జిల్లా రామకృష్ణా పూర్ లోని స్థానిక తరాక రామ కాలనీలోని రజక ప్రజా సేవ సంఘము ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం కార్యదర్శి గంగాధరి సతీష్ మాట్లాడుతూ మహారాష్ట్రలో రజకులను ఎస్సీ జాబితాలో కొనసాగుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. దళిత బంధు పథకం ఏ విధంగా ఉందో రజకులకు కూడా 10 లక్షల రూపాయలు అందజేసి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొలిపాక మల్లికార్జున్, ఉపాధ్యక్షులు పైతారు ఓదేలు, సెక్రెటరీ నేరెళ్ల శంకర్, సభ్యులు గంగాధరి చంద్రమోహన్, డబ్బా రవేష్, మినపురం మల్లయ్య,నడిగొట పోశం, శంకర్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మధిర టిడిపి ఆధ్వర్యంలో ఐలమ్మ 126వ జయంతి



మధిర, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంప్రభుత్వం అధికారాయుతంగా జరుపుచున్న నేపథ్యంలో ఈరోజు మధిర నియోజకవర్గ టీడీపీ కార్యాలయం లో ఐలమ్మ జయంతి ఉత్సవాన్ని పండుగలా జరిపిన తెలుగుదేశం శ్రేణులు ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి మధిర అర్బన్ మండల టీడీపీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షత వహించారు ముందుగా రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖరబాబు నాయకులు వంగాల రామకోటి మేడేపల్లి రాణి కోనేరు రాణి పగిడిపల్లి విజయమ్మ సట్టు వెంకటేశ్వరులు మాదాల నరసింహారావు తదితరులు మల్లెల వెంకయ్య ఖమ్మంపాటి పుల్లారావు తదితరులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తదుపరి బలహీన వర్గాలకు పలు సేవాలందించుచున్న సట్టు వేంకటేశ్వరులను మల్లెల వెంకయ్యను ఖంమ్మంపాటి పుల్లారావును లంకా సత్యం మునగంటి సంగయ్య గౌరరాజు శ్రీనివాస్ నరసింహారాలను ఘనంగా సన్మానించారు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని స్వీట్స్ పంచుకొన్ని ఐలమ్మకు జే జే లు పలికారు ఇంకా రామనాధం ఇతర నాయకులు మాట్లాడుతూ ఐలమ్మ జీవిత ఘట్టాలు పోరాటాలు వారి వారి కుటుంబ సభ్యుల త్యాగాలు తత్ఫలితంగా నిజాం పరిపాలన దేశముఖ్ జాగీర్దారుల రజాకార్ల దౌష్ట్యాల నుండి విముక్తిపొంది నిజాం సంస్థానం కూలిపోయి స్వరాష్ట్రం ఏర్పాటుకు దోహదం చేసినదని తెలియజేసారు ఐలమ్మ తెలంగాణా రైతాంగ పోరాట స్ఫూర్తితోనే డిల్లీ సరిహద్దులలో ప్రధాని మోడీ తెచ్చిన నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా ప్రస్తుత రైతాంగం పోరాడుతున్నదని వారు, ప్రతిపక్షాలు నిర్వహించుచున్న రేపటి బందలో పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం నాయకులు పిలుపు నిచ్చారు. బడుగు బలహీన వర్గాల ఒత్తిడి, చైతన్యం, ఐలమ్మ పోరాట పటిమ ,ఈటెల రాజేంద్ర రాజీనామా పుణ్యంతో ఐలమ్మ ఘన చరిత్రకు అధికారిక గుర్తింపు వచ్చిందని రామనాధం మాట్లాడుతూ అన్నారు పోరాడితే పోయేది సంకెళ్లే అని అమరురాలైన ఐలమ్మ నిరూపించినదని ఆమార్గంలోనే ఆస్ఫూర్తి తోనే పార్టీ శ్రేణులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీసుకొంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలపై పోరాడాలని తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తేవాలని అదే ఐలమ్మకు ప్రజలు ఇచ్చే నిజమైన నివాళి అని రామనాధం అన్నారు

## ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకలు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకలను మండల రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి,జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా జయంతి సందర్భంగా రజక కుటుంబాలకు రజక బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, 50 సంవత్సరాలు నిండిన రజకులకు ఆసరా పింఛన్, నిరుద్యోగ యువకులకు సబ్సిడీ లోన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశం,ఉపసర్పంచ్ మై సొల్ల మచ్చగిరి,నాయకులు దంతూరి సత్తయ్య,బోల్ల శ్రీనివాస్,గరిసె రవి,వెలిమినేటి రమేష్, వడ్లకొండ నరసింహ,మైసొల్ల మల్లయ్య,లక్ష్మీ నర్సు, యాదగిరి,ప్రవీణ్,సాయి హరీష్,బొడ్డుపల్లి నరేష్,రమేష్,ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

## మధిర సేవాసమితి హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో

## సేవయే మా మార్గం సేవ యే మా లక్ష్యం



మధిర సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: మధిర సేవా సమితి, హరే రామ హరే కృష్ణ నారాయణ సేవ శ్రీధ్యాన చక్ర హీలింగ్ పీఠం సంయుక్త ఆధ్వర్యంలో పేద మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీమధిర పట్టణ మధిర పరిసర గ్రామల నిరుపేద మహిళలకు ఈరోజు స్థానిక గీతా మందిరంఆవరణ నందు ఆర్థిక సహకారంతో 50% సబ్సిడీ అమౌంట్ తో నిరుపేద మహిళలకు ఆర్థిక స్వావలంబన కొరకు కుట్టు మిషన్లు పంపిణీ చేసినారుఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి పట్టణ ఎస్ ఐ సతీష్ కుమార్ ,13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బిక్కి అనిత వ్యాపారవేత్త పుల్ల ఖండం చంద్రశేఖర్, శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం మాజీ అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు చేతుల మీదుగా పంపిణీ చేసినారుఈ సందర్భంగా ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ పేద మహిళలకు సబ్సిడీ మీద కుట్టు మిషన్లు పంపిణీ చేయుట మహిళలకు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడుతున్నదని ఈ సందర్భంగా సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవా సంస్థలను కొనియాడాఈ సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అతిథి టౌన్ ఎస్సై సతీష్ కుమార్ ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ పల్లపోతు ప్రసాదరావు, ముప్ప సాని రాధాకృష్ణ, మహంకాళి రామకృష్ణ తిలక్, కోమటిడి శ్రీనివాసరావు, మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి,యర్రా లక్ష్మణ్, కోమటి సుధాకర్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.


## ఊట చెరువులో చేపలు పెంచుకొనుటకు వేలం

### కెరెల్లి గ్రామ సర్పంచ్ కె.నర్సింహారెడ్డి, కార్యదర్శి రేవన్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 26 సెప్టెంబర్ ప్రజాపాలన : ఊట చెరువులో చేపలు పెంచుకొనుటకు కెరెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహించనున్నామని గ్రామ సర్పంచ్ కె.నర్సింహారెడ్డి, కార్యదర్శి రేవన్ గౌడ్ లు సంయుక్తంగా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా పరిధిలోని ధారూర్ మండలానికి చెందిన కెరెల్లి గ్రామం, అనుబంధ గ్రామాలు కొండాపూర్ ( కుర్దు ), బాచారం గ్రామాల ప్రజలు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల ప్రజలు 1000 రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. 29 సెప్టెంబర్ 2021 బుధవారం ఉదయం 10.30 గంటలకు కెరెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## బోడుప్పల్ కార్పొరేషన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్26 (ప్రజాపాలన ప్రతినిధి): బోడుప్పల్ కార్పొరేషన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నర్సింహా ఆధ్వర్యంలో శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ 5,6 లైన్ మరియు శ్రీ సాయి ఎంక్లేవ్ ఫేస్-3 వెస్ట్ మారుతీ నగర్ కాలనీలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ, స్థానిక కార్పొరేటర్ చీరాల నరసింహాతో కలిసి మంత్రి మల్లారెడ్డి రూ50 లక్షలతో కొత్త డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్, టీఆర్ఎస్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, మీసాల కృష్ణ, రాములు, శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు అంజయ్య, జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, పెంట రెడ్డి కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కనకయ్య, వెస్ట్ మారుతీ నగర్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, జనరల్ సెక్రటరీ యాదగిరి, 28వ డివిజన్ అధ్యక్షులు చిన్నిగల్ల సంతోష్,జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు భార్గవి, జెనరల్ సెక్రటరీ లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు: డివైఎఫ్ఐ



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్26, ప్రజాపాలన : నిరుద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మిడిపల్లి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాలలో (భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ) డివైఎఫ్ఐ జిల్లా ప్రథమ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ మధ్యకాలంలో ఉద్యోగాలు రావడం లేదని అమరులైనవారికి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరిగెల మహేష్ , జిల్లా ఉపాధ్యక్షులు దేవదాస్ , రాజేశ్వరి, వెంకటేష్,హరీష్,సంతోష్ , నవీన్, రాజశేఖర్, జిల్లాలోని వివిధ మండలాల నుంచి డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, కాలనీ వాసులు కలిసి సీఐ మహేందర్ రెడ్డి కి సన్మానం



బాలాపూర్, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి : 2021వినాయక చవితి ఉత్సవాలను, గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని శాంతి భద్రతలతో సమర్థతతో సామరస్యంగా నిర్వహించిన మీర్ పేట పోలీస్ సిబ్బంది. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 16 వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, శ్రీ సాయి కృప నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మేకల యాదగిరి ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సిఐ మహేందర్ రెడ్డి కి సన్మానం. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... రాత్రి పగలు విధులు నిర్వహించిన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డికి శక్తి వంచన లేకుండా బందోబస్తులో ఎంతో కృషి చేసిన పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృపా నగర్ కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల యాదగిరి , ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, పెద్ది రెడ్డి , సహదేవ్ లు కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## పోడు రైతుల ను ఇబ్బందులకు గురి చేస్తే ప్రతిఘటిస్తాం

### పోడు రైతుల సమస్యలపై జిల్లా మంత్రి స్థానిక శాసనసభ్యులు స్పందించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు , సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నో సంవత్సరాల నుంచి పోడు భూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న పోడు సాగు దారులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రతిఘటిస్తామని సిపిఐ వైరా నియోజకవర్గ నాయకురాలు భానోత్ విజయ బాయ్ అన్నారు, ఆదివారం సిపిఐ నియోజకవర్గ మాజీ కార్యదర్శి చంద్ర నరేంద్ర కుమార్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో మాట్లాడుతూ ,పోడు రైతుల సమస్యలను పరిష్కరించి వారికి హక్కు పత్రాలు మంజూరు చేస్తామని ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాన్ని విస్మరించారని ఆరోపించారు పోడు రైతుల సమస్యలను పరిష్కరించకుండా వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం సిగ్గుచేటని అన్నారు పోడు రైతుల సమస్యలపై జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు వైరా నియోజకవర్గం లోని కొనిజర్ల మండలం లోని మహిళా పోడు రైతుల పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని అన్నారు 2005 అటవీ హక్కు చట్టం ప్రకారం పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులందరికీ హక్కు పత్రాలను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తోందన్నారు మూడు రైతు వ్యవసాయ చట్టాలను తీసుకురావడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వాటిని రద్దు చేయాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రద్దు చేయకపోవటం శోచనీయమని అన్నారు చట్టాలను రద్దు చేసే వరకు మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సోమవారం చేపడుతున్న భారత్ బందులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ సిపిఎం కాంగ్రెస్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఓ పి డి ఆర్ ఎల్ హెచ్ పి ఎస్ చంద్ర నరేంద్ర కుమార్ చిమలపటి బిక్షం యాస కొండలరావు ఎదులాపురం గోపాల్ రావు చిలుకూరు కృష్ణయ్య మందా బాబు.బచలలక్ష్మయ్య నాగేశ్వరరావు ఎల్లంకి మధు గార్ల పటి వెంకటి ఎస్ కె నాగులు మీరా గార్లపాటి వీరభద్రం మాజీ ఎంపిటిసి బానోత్ ఇస్రా తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



నెల్లికుదురు, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో ని విశ్రాంతి భవనంలో పట్టణ అధ్యక్షులు రత్న పురం యాకయ్య గారి అధ్యక్షతన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా రజక సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పూలు అర్పించిన్నారు ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ సాయుధ పోరాట యోధురాలు చాకలి అయిలమ్మ జయంతి పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండలం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిస్థాపించాలని రజకులకు రజక బంధు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో భాగంగా రజక సంఘాల నాయకులు కందగట్ల వెంకటేశ్వర్లు వారి పెల్లి మల్లయ్య యాకయ్య భద్రయ్య బండి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## యువతకు పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఐలమ్మ 126వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న సిపిఐ వైరా నియోజకవర్గ నాయకురాలు భానోత్ విజయ బాయ్. తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ నేటి యువతకి పోరాట స్ఫూర్తి అని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రపంచానికి చాటిన నిప్పు కణిక అని సిపిఐ వైరా నియోజకవర్గ నాయకురాలు భానోత్ విజయ బాయ్ అన్నారు ఆదివారం పాపకొల్లు లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా విజయ బాయ్ మాట్లాడుతూ దేశ్ముఖ్ల రజాకార్ల దొరల భూస్వాముల పెత్తందార్ల దోపిడి ఆగడాలను చూస్తూ భరించలేక భూమి నాది పండించిన పంట నాది తీసుకువెళ్లడానికి దొర ఎవడు అని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఐలమ్మ కు ఉందని వారి పోరాట స్ఫూర్తితో నేటి యువత ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా డివిజన్ మాజీ కార్యదర్శి చంద్ర నరేంద్రకుమార్ సిపిఎం నాయకులు యాస కొండలరావు ఉడల వెంకటేశ్వర్లు సిపిఐ నాయకులు ఎల్లంకి మధు నిమ్మ టూరి లచ్చయ్య ఊడల శీను కొండ వీరయ్య గార్లపాటి వెంకటి సిపిఐ పాపకొల్లు మాజీ ఉపసర్పంచ్ గార్లపాటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## నేటి భారత్ బంద్ ను విజయవంతం చేయాలి

### మోదీ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టడానికి ఏకంకావాలి అఖిలపక్షం సమావేశంలో నేతలు



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 26, ప్రజాపాలన : నేటి భారత్ బంద్ ను విజయవంతం చేయాలని , మోదీ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టడానికి ప్రతిపక్షాలు ఏకంకావాలని అఖిలపక్షం సమావేశంలో నేతలు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం భారత్ బంద్ నిర్వహించాలని జాతీయ రైతు సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇందుకు దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలన్ని మద్దతు ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు నివాసం లో వామపక్ష పార్టీ నేతలతో కలిసి అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమాఖ్య వ్యవస్థపై దాడి చేసేలా, అప్రజాస్వామిక విధానంలో మోదీ పాలన కొనసాగుతోందని అన్నారు. మూడు వ్యవసాయ వ్యతిరేక చట్టాల్ని వ్యతిరేకిస్తూ, మోదీ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగడుతూ దేశ వ్యాప్తంగా ఈ నెల 27 తలపెట్టిన భారత్ బంద్ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని వారు అన్నారు. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న రైతుల ఆందోళనకు ఊతమివ్వడానికి భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం ఆధాని, అంబానీల కోసం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ కంపెనీలను నిర్వీర్యం చేసి ఆర్థిక దోపిడీకి పాల్పడుతుందని అన్నారు. రేపు జరగబోయే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని విజ్ఞాపి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోపలువురు చేరిక



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్26, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కు చెందిన టిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్ రావు సమక్షంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ బండారి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈసందర్భంగా టీఆరెస్ యువజన మండలం కార్యదర్శి భీమిని రాజేష్ ,ఏడవ వార్డు యువజన అధ్యక్షుడు ఆనందం శ్రీకాంత్ ,టిఆర్ఎస్వి అసెంబ్లీ నాయకుడు వెంకటేష్ లతోపాటు 40మంది టిఆర్ఎస్ నాయకులను , మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ అధ్యక్షుడు భూపతి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి తిరుపతి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్మిల వేణు, యువజన జిల్లా అధ్యక్షుడు తాళ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు తెలుగు లావణ్య దేవేందర్,సంధ్యారాణి- రామ్మూర్తి యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేష్,ఖాలీద్,మహేష్,అంజయ్య, అరుణ్,రాజన్న,పోషన్న , తదితరులు పాల్గొన్నారు.

## విహారిక కాలనీ సీ సెక్టార్ నూతన అధ్యక్షులుగా అశోక్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్26 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ లోని విహారిక కాలనీ సీ సెక్టార్ నూతన అధ్యక్షులుగా అశోక్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సమక్షంలో విహారిక కాలనీ సీ సెక్టార్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. విహారిక కాలనీ సీ సెక్టార్ నూతన అధ్యక్షులుగా అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజు నాయక్, ఉపాధ్యక్షుడిగా రాజేందర్, మంజుల, సంయుక్త కార్యదర్శులుగా సత్యనారాయణ చారి,శోభ, కోశాధికారిగా మారుతీ ఎన్నికయ్యారు. అడ్వైసర్స్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, కల్చరల్సెక్రటరీ,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్య వర్గ సభ్యులను కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ: జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 26 సెప్టెంబర్ ప్రజాపాలన : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ కొనియాడారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అన్నపరెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 126వ జయంతి ఉత్సవాలను అధికారికంగా జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణ ప్రముఖులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ,పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను గడగడ లాడించిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె ధైర్యసాహసాలు, ఆశలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాయుధ రైతాంగ పోరాటం చేసిన తెలంగాణ వీర వనిత, జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఇక నుండి ప్రతి ఏటా రాష్ట్ర వేడుకగా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, విద్య మౌలిక వసతుల కల్పనల సంస్థ చైర్మన్ నాగేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, బిసి సంక్షేమ శాఖ అధికారిని పుష్పలత, డిటీడీఓ కోటాజి, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెద్ద లాల్ రాములు వికారాబాద్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు అనంతయ్య జిల్లా రజక సంఘం మాజీ అధ్యక్షుడు సత్తయ్య, జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రాజు తదితర నాయకులు అందరు ఈ సందర్బంగా వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర, ఆమె చేసిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనియాడారు.

## వినాయకుని నిమజ్జనం



ఇబ్రహీంపట్నం తేదీ సెప్టెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మంచాల్ రోడ్డు పక్కనే ఉన్న వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం శనివారం రోజు స్కై బ్లూ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ విఘ్నేశ్వరుని శోభయాత్రలో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా ఏసీపీ బాలకృష్ణారెడ్డి వారికి స్కై బ్లూ యూత్ అసోసియేషన్ వారు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి మరియు ఇబ్రహీంపట్నం ఏసీబీ బాలకృష్ణ రెడ్డి , సీఐ సైదులు పాల్గొనారు.విగ్నేశ్వరుని మహా ప్రసాద లడ్డువేలంలో పాల్గొన్న ప్రముఖులలో శేరిగూడ వాస్తవ్యులు క్యామ శ్రీకాంత్ (బజాజ్ ఎలక్ట్రానిక్స్ మేనేజర్) 95000 కు మహా ప్రసాదన్ని లడ్డునీ కైవసం చేసుకున్నారు .శోభ యాత్ర లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

## మాజీ ఎంపీ పొంగులేటి సుడిగాలి పర్యటన..



పాలేరు సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలం లోని మోటాపురం, చెన్నారం, బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ మోటాపురం ఎంపీటీసీ బాలాజీ ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చెన్నారం లో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని రజకులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో చాగంటి మధుసూదన్ రావు గంజికుంట్ల వెంకన్న, కోదాడ శ్రీనివాసరావు, కిరణ్, సైదారెడ్డి, నల్లమల్ల వెంకటేశ్వర్ల, మేకల వెంకటేశ్వర్ల, అనగాని నరసింహారావు, కోడాలి గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ టీకాతో భరోసా...మేయర్



బాలాపూర్:సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఏలాంటి అపోహలు నమ్మకుండా టీకా వ్యాక్సిన్ వేసుకోవాలని కార్పొరేషన్ మేయర్ చిగురంత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 16వ, 17వ 31 వ డివిజన్ లలో ఉచిత కరోనా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డ, ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... కాలనీలొనే టీకా వ్యాక్సిన్ వేస్తున్న కరోనా వ్యాక్సిన్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. కార్పొరేషన్ లోని ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలనే ఉద్యేశంతో ప్రతి డివిజన్ లో మూడు రోజుల పాటు వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, బాలాపూర్ పీహెచ్ సి వైద్యాధికారి నర్సింగ రావు, నాయకులు మల్లయ్య, నారాయణ గౌడ్, గీత కాలనీ వాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## :బోనకల్ మండల అధ్యక్ష కార్యదర్శులు గా చేబ్రోలు మల్లికార్జునరావు





బోనకల్: సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండల అధ్యక్ష కార్యదర్శులు గా చేబ్రోలు మల్లికార్జునరావు మోదుగ నాగేశ్వరరావు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని నియమించినందుకు రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామ నాగేశ్వరావు,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ కొండల కొండల రావు,మధిర నియోజవర్గ ఇన్చార్జి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మా నియామకాలకు సహకరించిన బోనకల్ మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మండలంలోని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులకు మరియు రైతుబంధు జిల్లా మండల గ్రామ సభ్యులకు మండల టిఆర్ఎస్ నాయకులకు గ్రామ టిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా ము.

## చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకలు



బాలాపూర్, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ అని అర్కాల టిఆర్ఎస్ నూతన అధ్యక్షులు కామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిట్యాల చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ అధ్యక్షులు మాట్లాడుతూ.... భూమి కోసం, భుక్తి కోసం ,వెట్టి చాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ తెరాస నాయకులు దీప్లాల్ చౌహాన్, యూత్ అధ్యక్షులు నాగరాజు, కార్పొరేటర్లు గజ్జల రమచందర్, మదరి రమేష్, జిల్లెలగుడ రజక సంఘం అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు శంకర్, ఇతర నాయకులు జంగయ్య ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌బంద్ కి ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మద్దతు



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 26, ప్రజాపాలన :ఈ నెల 27 న రైతులు తలపెట్టినా భారత్ బంద్ కి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ నాయకత్వం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని , అన్ని రాష్ట్రాల్లోనీ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను ఈ బంద్ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు నల్లా నాగేంద్ర ప్రసాద్తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున రేపటి భారత్ బంద్ కి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు. బంద్ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని ఈ భారత్ బంద్ నీ విజయవంతం చేసి రైతులకు మద్దతు గా నిలవాలని కోరారు.అదే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వము తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గతంలోనే ఢిల్లీ అసెంబ్లీలో రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వము వెనక్కి తీసుకోవాలని తీర్మానం చేశారని పేర్కొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహానికి ఘనంగా నివాళి





జగిత్యాల, సెప్టెంబర్, 26 (ప్రజాపాలన ప్రతినిధి): వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంతసురేష్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. జడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ వెనకబడిన తరగతుల ప్రజల హక్కుల కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మదని తెలంగాణ ఉద్యమ పోరాటం ఐలమ్మ స్పూర్తితో జరిగిందని, కుల, మత భేదం లేకుండా అన్ని కులాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని, మహిళలందరికి స్పూర్తినిచ్చింది, మహిళలకు గర్వకారణము చాకలి ఐలమ్మ అని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐలమ్మ రజాకార్ల, దొరలతో పాలనకు వ్యతిరేకంగా కొట్లాడి పోరాటంచేసిన ఘనత ఐలమ్మదని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి అధికారికంగా నేడు జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర శేఖర్, మునిస్పల్ చైర్మన్ భోగ శ్రావణి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ, స్థానిక కౌన్సిలర్ బాలే లత శంకర్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్, బీజేపీ నాయకులు రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గిరి, రజక సంఘ జిల్లా అధ్యక్షుడు నారాయణ, మండల అధ్యక్షుడు పోచాలు, ప్రజాప్రతినిధులు నాయకులు రజక సంఘ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ లో భారత్ బంద్ ను విజయవంతం చేద్దాం

### ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి



వికారాబాద్ బ్యూరో 26 సెప్టెంబర్ ప్రజాపాలన : సోమవారం జరుగబోవు భారత్ బంద్ ను విజయవంతం చేద్దామని ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధినాయకత్వం ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు మేరకు ధారూర్ మండల కేంద్రంలో భారత్ బంద్ ను విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, రాజకీయ ప్రతినిధులు, హితైషులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## వైశ్య సంఘం వినాయకుడి లడ్డూ వేలం లక్ష 5116



మంచిర్యాలబ్యూరో, సెప్టెంబర్26, ప్రజాపాలన : మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం సంయుక్తంగా నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక విశ్వనాధ్ ఆలయం కాలక్షేప మండపం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో గణపతి విగ్రహాన్ని అలంకరించిన వస్త్రాలు 11,116 రూపాయల కు ఇరుకుల్ల సూర్యనారాయణ, పెద్ద వినాయక విగ్రహం అలంకరించిన వస్త్రాలు 25,116 రూపాయల కు వెనిశెట్ల రాఘవేంద్ర , వినాయకుడి పీఠం పై వాడిన వస్త్రాలు ఆసనాలు 9,116 రూపాయల కు కంభంపాటి కమలాకర్, వినాయకుడి శాలువా 12116 రూపాయల కు మల్యాల శ్రీనివాస్ , నవగ్రహ పీఠం ను 11,116 రూపాయల కు మోటారి అశోక్, కలశం ను 32,116 రూపాయల కు బాల ప్రభాకర్, 55,116 రూపాయల కు వినాయకుడి హుండీని పుల్లూరు సతీష్ వేలంలో దక్కించుకున్నారు. అలాగే 1,05,116 రూపాయల కు వినాయకుడి లడ్డు ను మల్యాల శ్రీనివాస్ దక్కించుకున్నారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన దాతలు వైశ్య సంఘం, యువజన సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల ముఖేష్ , కార్యదర్శి అంచూరి నగేష్ ,.కోశాధికారి ముత్యాల శ్రీనివాస్ , యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి కమలాకర్ , కార్యదర్శి తణుకు శ్రీనివాస్ , కోశాధికారి పడకంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు



బాలాపూర్, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జమీందారులకు వ్యతిరేక పోరాటం చేసినా చాకలి ఐలమ్మ అని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఆదివారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ..... భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కొసం ఆనాడు జమిందార్ లకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఎందరికో స్పూర్తిగా నిలిచిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. చిట్యాల చాకలి ఐలమ్మ చేసిన గొప్ప గొప్ప త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్,వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కార్యలయ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ విజయవంతం చేద్దాం: జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి ఆర్.మహిపాల్




వికారాబాద్ బ్యూరో 26 సెప్టెంబర్ ప్రజాపాలన : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి ఆర్.మహిపాల్ విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వివరించారు. దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు దళితుల పైన దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం జరగబోయే భారత్ బంద్ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సుదర్శన్ జిల్లా నాయకులు లక్ష్మణ్ హరికృష్ణ రమేష్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 26, (ప్రజాపాలన ప్రతినిధి ):మండలం లోని పలు గ్రామాల్లో చాకలి ఐలమ్మ126 వ జయంతిని ఘనంగా నిర్వహించారు మండలంలోని వర్ష కొండ గ్రామంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, నాయకులు, ఇబ్రహీంపట్నం మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకటి, తుక్కారం, ఉప సర్పంచ్ లక్ష్మణ్, గుజ్జరి ప్రకాష్, దోస నర్సయ్య, ప్రహ్లాద దశరథం, మరియు రజక సంఘ సభ్యులు,మీరా గంగాధర్, బాలకిషన్,యూత్ అధ్యక్షుడు, ఓరుగంటి నవీన్, మీరా అంజయ్య, సత్యనారాయణ, రాజేందర్, రమేష్, రాజు శేఖర్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సారంగాపూర్, సెప్టెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ రంగపెట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మరియు గ్రామంలోని పల్లె ప్రకృతివనం వైకుంఠ దామాన్ని స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ డా: చంద్రశేఖర్ గౌడ్ ఎంపీపీ కోల జమున జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి ఎంపీడీవో పుల్లయ్య సర్పంచ్ బెక్కం జమునశ్రీనివాస్ పల్లపు వెంకటేష్ గుగ్రాల రాజేందర్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నరసింహ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ బాపిరాజు ఎంపీటీసీల ఫోరమ్ జోగినపల్లి సుధాకర్ రావు ఎంపీటీసీ మలేపు విమల ఉప సర్పంచ్ రవి మాజీ సర్పంచ్ ఆనంద్ ఏఈ రాజమల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర దిగ్విజయం



బాలాపూర్:సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ శ్రేణుల పాదయాత్రతో టీఆర్ఎస్ సర్కారు పతనం అని బిజెపి తెలంగాణ రథసారథి పేర్కొన్నారు.సర్పంచులు, ఎంపిటిసిల వ్యవస్థలను లెక్క చేయని కేసీఆర్ కు బుద్ధి చెప్పాలినీ ప్రతి బిజెపి కార్యకర్తలు కంకణం కట్టుకున్నారని అన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో ఘనంగా సన్మానించిన మీర్ పేట్ 37వ డివిజన్ కార్పొరేటర్ మోడల బాలకృష్ణ తో కలిసి జీఎస్ గాజుల మధు ప్రజా సంగ్రామ యాత్ర నేటితో 30 వ రోజుకు చేరుకున్న సందర్భంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బద్దేనపల్లి చౌరస్తాలో శాలువాతో సన్మానించారు. పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని.... వరుణ దేవుడు కరుణించాలిని వేడుకున్నారు. 30 రోజుల పాటు పాదయాత్రలో.. యాత్ర మొత్తం వసతి విభాగాల్లో నిరంతరం పని చేస్తున్నా మోడల్ బాలకృష్ణ ను గాజుల మధు లను అభినందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ....టీఆర్ఎస్ సర్కారుకు ప్రజాప్రతినిధులు అంటే లెక్క లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ సర్కారు, మంత్రి హరీష్ రావు వ్యవహారశైలిని బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మీర్పేట్ బాలకృష్ణ. సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న ప్రజాప్రతినిధులను కించపరుస్తున్నారని చెప్పారు. వెంటనే స్పందించి భవిష్యత్తులో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభం అయిన పాదయాత్ర అక్టోబర్ 2న ముగియనుందని చెప్పారు.

## ఐలమ్మ జయంతి ఉత్సవాలు



బాలాపూర్:సెప్టెంబర్26ప్రజాపాలన (ప్రతినిధి) : ఆదివారం మీర్ పేట్ కార్పొరేషన్ లోని జిల్లేల గూడ రజక సంఘం ఆధ్వర్యంలో మంత్రాల చెరువు కట్టమీద చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, గజ్జల రామచందర్, రజక సంఘం నాయకులు భీమరాజు, బిక్షపతి , భీమరాజు, శంకర్, పుప్పాల రామకృష్ణ, కేతరాజుశంకర్, వెంకటేష్, భీమరాజు జంగయ్య తదితరులు తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## భామలంతా మరీ ఔట్ డేటెడ్ ఏంటి బంగార్రాజు?



కింగ్ నాగార్జున సరసన కథానాయికలు అనగానే ఎప్పటికప్పుడు ట్రెండీ బ్యూటీస్ ని బరిలో దించేవారు. కానీ ఇప్పుడు అలా లేదు. ఆయన నటిస్తున్న క్రేజీ సినిమా బంగార్రాజు కోసం ముగ్గురు ఔట్ డేటెడ్ బ్యూటీస్ ని బరిలో దించేయడం అభిమానుల్లో హాట్ టాపిక్ అయ్యింది.సోగ్గాడే చిన్ని నాయనా లో నటించిన రమ్యకృష్ణ ఇందులో భార్య పాత్రలో కనిపిస్తారు. నాగ చైతన్య సరసన కృతి శెట్టి నాయిక. కానీ రసికుడు అయిన బంగార్రాజుతో రొమాన్స్ చేసేందుకు చాలా మంది భామలు అవసరం. దానికోసం వెతగ్గా.. ముగ్గురు సీనియర్ బ్యూటీలను ఓకే చేశారని తెలిసింది. ఆ ముగ్గురు ఎవరు? అంటే.. రంభ- ఊర్వసి - మేనక అని పిలుచుకునే ఈ మూడు పాత్రల కోసం హీరోయిన్ వేదిక.. దూకుడు ఫేమ్ ఐటమ్ గర్ల్ మీనాక్షి దీక్షిత్ .. బెంగాలీ బ్యూటీ దర్శన బానిక్ లను ఎంచుకున్నారట. చిన్న పాత్రలే అయినా ఈ ముగ్గురు నటించిన రెండు పాటలు హైలైట్ కానున్నాయని తెలిసింది. అయితే వేదిక ఇప్పటికే తెలుగులో ఫేడవుట్ బ్యూటీ.. మీనాక్షి అప్పట్లో ఒకటీ అరా సినిమాల్లో మాత్రమే కనిపించి మాయమైంది. బానిక్ పెద్దగా తెలియనే తెలీదు. అయితే ఈ భామలకు నటన డ్యాన్సుల పరంగా మాంచి గ్రిప్ ఉంది. బహుశా అందుకే స్పెషల్ పాత్రల కోసం బరిలో దించారని ఒక సెక్షన్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయినా కింగ్ అంటే దూకుడైన లేటెస్ట్ భామలను బరిలో దించాలి కానీ.. అంటూ కొందరు ఫ్యాన్స్ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ్ కృష్ణ కురసాల ఆద్యంతం రక్తి కట్టించే రొమాంటిక్ మాస్ ఎంటర్ టైనర్ ని తెరకెక్కించనున్నారు. ఇందులో ప్రతి ఫ్రేమ్ లోనూ కలర్ ఫుల్ సన్నివేశాలు రక్తి కట్టిస్తాయి.

## బ్యాచిలర్ మరో కొత్త రిలీజ్ తేదీ ప్రకటన




అఖిల్ అక్కినేని - పూజా హెగ్డే జంటగా నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ టాలీవుడ్ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. ఈ సినిమా ప్రోమోలు- పోస్టర్లు- టీజర్ ప్రేక్షకులలో గొప్ప ఆసక్తి ఉత్సుకతని రేకెత్తించాయి. ఇంతకుముందు రిలీజ్ తేదీని ప్రకటిస్తూ మేకర్స్ పోస్టర్ ను షేర్ చేసారు. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రాన్ని 8 అక్టోబర్ 2021 న థియేటర్లలో విడుదల చేస్తామని ఇటీవల ప్రకటించారు.కానీ ఇప్పుడు తేదీ మారింది. మరో కొత్త తేదీతో ముద్రించిన పోస్టర్ ని తాజాగా బ్యాచిలర్ టీమ్ రిలీజ్ చేసింది. ఎలిజిబుల్ బ్యాచిలర్ వచ్చేది అక్టోబర్ 15న మాత్రమే అనేది దీని సారాంశం. ఈ దసరాకి కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చి ఆనందించదగిన చిత్రమిదని చిత్రబృందం ప్రకటించింది.చాలా మంది అర్హతగల బ్యాచిలర్ లు ఇప్పుడు థియేటర్ల వైపు వెళ్లే ఛాన్సుంది. కొత్త పోస్టర్ లో అఖిల్ - పూజ ప్లేన్ లో వెళుతూ విషెస్ చెప్పుకుంటూ ప్రకాశవంతమైన చిరునవ్వుతో కనిపిస్తున్నారు. పూజాతో అఖిల్ రొమాన్స్ మరో లెవల్లో వర్కవుట్ చేస్తున్నారని తొలి నుంచి పోస్టర్లు టీజర్లు వెల్లడించాయి. తాజాగా రిలీజ్ తేదీని ప్రకటించేశారు కాబట్టి మునుముందు మరిన్ని బ్యాచిలర్ గ్లింప్స్ ని బరిలో దించుతారనే అర్థమవుతోంది.మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రీకరణ చాలా కాలం క్రితం ముగిసింది కానీ మహమ్మారి కారణంగా విడుదల ఆలస్యం అయింది. కరోనావైరస్ మొదటి .. రెండవ వేవ్ కారణంగా ఈ చిత్రం రెండుసార్లు వాయిదా పడింది. మొదట జనవరి 21 న రిలీజ్ అన్నారు. ఆపై జూన్ 19 న వస్తుందన్నారు. తర్వాత అక్టోబర్ 8న అన్నారు. కానీ మూడు సార్లు వాయిదా పడింది. ఇప్పుడు మరో కొత్త విడుదల తేదీని ప్రకటించారు. అక్కినేని అభిమానులు ఈసారి సినిమా చూడాలని ఆశతో ఎదురుచూస్తున్నారు.మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించారు. అతను ఏడు సంవత్సరాల తర్వాత తెలుగు సినిమాకి తిరిగి వస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుండగా.. నేహా శెట్టి ఓ కీలక పాత్రలో కనిపించనుంది. కొత్త తరహా ప్రేమ కథగా రూపొందిన ఈ చిత్రాన్ని జిఎ 2 పిక్చర్స్ నిర్మిస్తోంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నివాసు- వాసువర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గోపి సుందర్ స్వరాలు సమకూర్చారు.

## తన మదర్ ని ఫ్రేమ్ లో అలా చూసి షాకైన కీర్తి



మహానటిగా అభిమానుల గుండెల్లో నిలిచిన కీర్తి.. ప్రముఖ మలయాళ నటి మేనక కుమార్తె అన్న సంగతి తెలిసిందే. తన మాతృమూర్తితో అరుదైన ఫోటోగ్రాఫ్ లను కీర్తి ఇంతకుముందు చాలాసార్లు సోషల్ మీడియాల్లో షేర్ చేసింది. ఇప్పుడు మరో అరుదైన ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసింది. కీర్తి సురేష్ ఇన్ స్టా వేదికగా ఓ ఫోటోను తన అభిమానులతో పంచుకుంది. కీర్తి తల్లి మేనక నటించిన మలయాళ క్రైమ్ థ్రిల్లర్ %--%భ్రమమ్%--%లో ఫోటోగ్రాఫ్ అది. అమెజాన్ ప్రైమ్ వీడియోస్ లో భ్రమమ్ స్ట్రీమింగ్ అవుతోంది. కీర్తి తన తల్లిగారి అందమైన ఫోటోని ఆశ్చర్యంగా చూస్తోంది.మా..! మీరు చభ్రమలోకంలో ఎలా ముగించారు? అన్న వ్యాఖ్యను ఈ ఫోటోకి జోడించింది కీర్తి. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ను కూడా ట్యాగ్ చేస్తూ.. నేను దీన్ని సరిగ్గా చూస్తున్నానా? అక్టోబర్ 7 న అమెజాన్ ప్రైమ్ వీడియోలో భ్రమమ్ ప్రీమియర్ ల వరకు అభిమానులు వేచి ఉండాలి.. అని వ్యాఖ్యానించారు. భ్రమమ్ అనేది పాపులర్ బాలీవుడ్ క్రైమ్ థ్రిల్లర్ అంధాధున్ కి అధికారిక రీమేక్. ఈ చిత్రంలో రాశి ఖన్నా ఒక కథానాయిక. దీనికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రవి కె చంద్రన్ దర్శకత్వం వహించారు.


తల్లి మేనక పాత్రలో మహానటి

మహానటి తర్వాత కీర్తి సురేష్ కోలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. సర్కార్ వారి పాట మినహా తెలుగులో పెద్ద హీరోలతో సినిమాలేవీ లేవు. అయితే కోలీవుడ్ లో మాత్రం వచ్చిన ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదు. హీరోయిన్ గా అవకాశాలు అందుకుంటూనే సోలోగానూ సత్తాచాటే ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో అమ్మడికి ఓ అరుదైన అవకాశం లభించింది. తల్లి మేనక నటించిన నెట్రికన్ సినిమాలో తల్లి పాత్రను పోషించే అవకాశం కీర్తికి దక్కింది. కన్నడలో మేనక నాటి క్లాసిక్ హీరోయిన్లలలో ఒకరు. తల్లి వారసత్వాన్ని పుణికి పుచ్చుకునే కీర్తి తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. లక్కీగా ఇప్పుడు తల్లి నటించిన చిత్రంలోనే నటించే అవకాశం వరించింది. నేత్రికన్ సీక్వెల్ చేయాలన్నది ధనుష్ డ్రీమ్. ఇటీవలే ఆ విషయాన్ని బహిర్గతం చేసాడు.ఇందులో హీరోగా నటించింది సూపర్ స్టార్ రజనీకాంత్. అంటే ధనుష్ మామ అన్న మాట. ఇప్పుడు మామ నటించిన పాత్రలోనే అల్లుడు నటించడం..అటు తల్లి నటించిన పాత్రలో తనయ నటించడం యాధృచ్ఛికంగా జరుగుతోంది. ధనుష్-కీర్తి సురేష్ గతంలో రైల్ సినిమాలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. ఇక నెట్రికన్ సీక్వెల్ దర్శకుడు ఎవరు? నిర్మాత ఎవరు? అన్న వివరాలు తెలియాల్సి ఉంది. ధనుష్ డ్రీమ్ ప్రాజెక్ట్ కాబట్టి అతనే నిర్మాతగా వ్యవరించనున్నారని కోలీవుడ్ వర్గాల సమాచారం.

నయన్ నేత్రికన్ వేరు..!

ఇక నేత్రికన్ పేరుతో ఇటీవలే నయనతార ప్రధాన పాత్రలో ఓ కొరియన్ సినిమా రీమైకై విడుదలైన సంగతి తెలిసిందే. నయన్ నేత్రికన్ కథాంశం ఆసక్తికరం. కొందరు అమ్మాయిలు అబ్బాయిల సమూహం నగరం నడిబొడ్డున బాగా పాపులరైన పబ్లో పార్టీ చేసుకుంటుంది. గ్యాంగ్ లోని అబ్బాయిలలో ఒకరు కొకైన్ ని స్వీకరించి.. ఆదిత్యను ప్రయత్నించమని బలవంతం చేస్తాడు. ఆదిత్య నిరాకరిస్తాడు. అతనికి తన సోదరి దుర్గా అక్క (నయనతార) నుండి నిరంతర కాల్ లు వస్తున్నాయని చెబుతాడు. ఓ ఎంక్వయిరీలో పబ్ నుంచి తిరుగు ప్రయాణంలో వారు కారు ప్రమాదానికి గురవుతారు. ఈ ప్రమాదంలో ఆదిత్య చనిపోగా దుర్గ కంటిచూపు కోల్పోతుంది. కంటిచూపు కోల్పోయిన దుర్గ సాహసాలు ఎలాంటివి అన్నదే సినిమా. దర్శకుడు మిలింద్ రావు సంఘర్షణ నేపథ్యంలో ఆద్యంతం అద్భుతంగా తెరకెక్కించారు.

## రౌడీ లైగర్ నుంచి సర్ ప్రైజింగ్ అప్ డేట్





రౌడీ స్టార్.. టాలీవుడ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం లైగర్. వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే తెలుగు తెరకు పరిచయం అవుతోంది. పూరి కనెక్ట్స్ .. ధర్మా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ పూరి జగన్నాథ్ ...చార్మీలతో కలిసి కరణ్ జోహార్.. అపూర్వ మెహతా సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ముంబైలో కీలక సన్నివేశాలతో పాటు పలు ఛేజింగ్ దృశ్యాలని తెరకెక్కించిన పూరి ఆ తరువాత కోవిడ్ కారణంగా షూటింగ్ కి బ్రేకేశారు. ఇటీవలే మళ్లీ షూటింగ్ స్టార్ట్ చేశారు. రమ్యకృష్ణ.. రోణిత్ రాయ్.. మకరంద్ దేశ్ పాండే.. అబ్దుల్ ఖాదిర్ అమీన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ దేవరకొండ బాక్సర్ గా నటిస్తున్న ఈ మూవీనితో విజయ్ దేవరకొండ బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి మరో సర్ ప్రైజింగ్ అప్ డేట్ రాబోతోంది. ఈ నెల 27న సాయంత్రం 4 గంటలకు ఈ మూవీ నుంచి స్ట్రైకింగ్ అనౌన్స్ మెంట్ ని మేకర్స్ ప్రకటించబోతున్నారు. ఇందుకు సంబంధించిన ప్రకటనని తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. టీజర్ ని రిలీజ్ చేయబోతున్నారా? లేక మరో సర్ ప్రైజ్ అప్ డేట్ ఏదైనా చెప్పబోతున్నారా అన్నది విజయ్ దేవరకొండ అభిమానులతో పాటు సామాన్య ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## తలైవి కి ఓటీటీలోనూ తిప్పలేనా?



బాలీవుడ్ నటి కంగనా రనౌత్ నటించిన తలైవి ఇటీవలే థియేటర్లో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. రిలీజ్ అయి రెండు వారాలు గడిచిపోవడంతో గత రాత్రే సినిమా హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కూడా మొదలైంది. ఇక తెలుగు..తమిళ్ వెర్షన్ ఓటీటీ రైట్స్ అమెజాన్ ప్రైమ్ దక్కించుకుంది. అయితే ఈ ప్లాట్ ఫాం పై ఇంకా స్ట్రీమింగ్ కి రాలేదు. ఈ నేపథ్యంలో తలైవి కి ఓటీటీలోనూ ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే తలైవి పైరసీ జరిగింది. కొన్ని వెబ్ సైట్స్ లో ప్రింట్ లు వైరల్ అవుతున్నాయి. ఇక నెట్ ఫ్లిక్స్ హిందీ వెర్షన్ వచ్చేస్తే చాలా మంది ఆడియన్స్ ముందుగా అందులోనే చూస్తారు.అలాగే హెచ్ డీ ప్రింట్ కూడా బయటకు వచ్చే అవకాశం ఉంది. ఆ రకంగా చూస్తే తెలుగు..తమిళ్ వెర్షన్ రైట్స్ దక్కించుకున్న అమెజాన్ ప్రైమ్ కి ఇది భారీ నష్టమని అంటున్నారు. అయితే అమెజాన్ ప్రైమ్ లెక్కలు మరోలా కనిపిస్తున్నాయి. నెట్ ఫ్లిక్స్ లో వీక్షించాలంటే కాస్ట్ ఎక్కువ. అదే ఆమెజాన్ లో తక్కువ ధరకే తలైవి అందుబాటులో ఉంటుంది. పైగా నెట్ ఫ్లిక్స్ కన్నా ఆమెజాన్ కే సౌత్ లో ఎక్కు మంది సబ్ స్క్రైబర్లు ఉన్నారు అన్న ధీమా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. పైగా ఇది తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత కథ కాబట్టి ఇక్కడ ఆడియన్స్ ఎక్కువగా కనెక్ట్ అవుతుందని..నెట్ ఫ్లిక్స్ కన్నా అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని ట్రేడ్ సైతం అంచనా వేస్తోంది. ఇలా ఎవరి క్యాలుక్లేషన్స్ వాళ్లకి ఉన్నాయి. ఇక థియేటర్లో తలైవి పెద్ద ఎత్తున రిలీజ్ కాని సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో థియేటర్లు పూర్తి స్థాయిలో తెరుచుకోకపోవడంతో అరకొరకగానే రిలీజ్ అయింది. దీంతో కంగనా ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన సంగతి తెలిసిందే. తలైవి చిత్రానికి ఎ.ఎల్ విజయ్ దర్శకత్వం వహించారు. కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ ఈ చిత్రం అంత ఇంపాక్ట్ చూపించలేకపోయింది.



## షాహిద్ కపూర్ “జెర్సీ” విడుదల కి డేట్ ఫిక్స్!



తెలుగు సినీ పరిశ్రమలో సూపర్ హిట్ సాధించిన జెర్సీ చిత్రాన్ని బాలీవుడ్ లో రీమేక్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. టాలీవుడ్ లో నాని హీరోగా నటించారు. ఈ చిత్రం లో నాని పాత్ర లో బాలీవుడ్ లో షాహిద్ కపూర్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి గౌతమ్ తున్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన విడుదల తేది పై చిత్ర యూనిట్ ఒక క్లారిటీ ఇవ్వడం జరిగింది. తాజాగా ఈ చిత్రాన్ని డిసెంబర్ 31 వ తేదీన విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. షాహిద్ కపూర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం లో మృణల్ ఠాకూర్, పంకజ్ కపూర్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అల్లు అరవింద్, సూర్య దేవర నాగ వంశీ, దిల్ రాజు, అమన్ గిల్ లు ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్, దిల్ రాజు ప్రొడక్షన్స్ మరియు సితార ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సచేత్ పరంపర ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989